సంపుటం 12 సంచిక 34 రిజిస్టరు నం H 46 స్థాపితం 1925

గోలకొండపత్రిక

5—2—1959 హైదరాబాద్ గురువారం
సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి ఎం.ఏ.
4 పేజీలు 7 నయా పైసలు

దేశాన్ని పెద్దఎత్తున పారిశ్రామికం చేయగలం

బెంగుళూరు, ఫిబ్ర 4: ప్రధాని నెహ్రూ నేడిక్కడ భారత సైన్స్ ఇన్స్టిట్యూట్ వజ్రోత్సవాల సందర్భంగా ఒక సభలో ప్రసంగిస్తూ ఎన్ని అవరోధాలున్నా దేశాన్ని పెద్ద ఎత్తున పారిశ్రామికం చేయగలమనడంలో తనకు ఎట్టి సందేహమూ లేదన్నారు పంచవర్ష ప్రణాళికల ద్వారా పట్టుదలతో శ్రమ టెక్నాలజీ సహాయంతో వ్యవహరిస్తున్నందున అభివృద్ధిజరిగి తీరుతుంది పంచవర్ష ప్రణాళికల్ని అమలు జరపడంలోనేగాక పారిశ్రామికీకరణం చేయడంలోకూడ మన ఆశయాలు నెరవేరగలవు ఫలితంగా అన్ని విధాల ప్రయోజనాలూ కలుగుతాయని నెహ్రూ అన్నారు

సహకారశాఖలో అవసరమైన మార్పులు

హైద్రాబాద్ ఫిబ్ర 4 ప్రస్తుత సహకారశాఖ వ్యవస్థలో ఎట్టి మార్పు అయినా అవసరమా? అనే అంశాన్ని పరిశీలించే నిమిత్తం వచ్చే నెలలో సహకారముంత్రులు ఉద్యోగుల సమావేశ నంతరం తాను దేశంలోని ప్రముఖ సహకార వాదుల సమావేశాన్ని ఏర్పాటు చేయగోరుతున్నట్లు కేంద్ర కమ్యూనిటీ అభివృద్ధి మంత్రి శ్రీ ఎస్-కె-డే నిన్న పటంచెరువు శిబిరంలో ప్రసంగిస్తూ అన్నారు- హరిజనుల సమస్య యిక పాంథికమైనదిగా ఉండదన్నారు-

భూసంస్కరణల్ని అమలుజరిపితీరాలి, మరోమార్గంలేదు

నాగపూర్ కాంగ్రెస్ తీర్మానం దేశ భవిష్యత్ విధానంగా ఉంటుంది

ప్రధాని నెహ్రూ ఉద్ఘాటన

జాతీయాభివృద్ధి కౌన్సిల్ కూడ ఆవిధంగానే తలపోస్తున్నదని వివరణ

బెంగుళూరు, ఫిబ్రవరి 4

ప్రధాని నెహ్రూ నేడిక్కడ ప్రసంగిస్తూ నాగపూర్ కాంగ్రెస్ మహాసభ భూసంస్కరణలపై గైకొన్న నిర్ణయాలను గట్టిగా సమర్థిస్తూ, అది భారతదేశ భవిష్యత్ విధానంగా ఉంటుందనడంలో తనకెట్టి సందేహమూ లేదని ఉద్ఘాటించారు జాతీయాభివృద్ధి కౌన్సిల్ అభిప్రాయాలు కూడ ఆవిధంగానే ఉన్నవి

ఈ నిర్ణయాల ఆశయం ఆహారోత్పత్తిని అధికంచేసి రైతులు దేశం సౌభాగ్య వంతం అయ్యేటట్లు చూడటమని నెహ్రూ అన్నారు ప్రజలలో సహకార భావం, స్వయం శక్తిని పెంపొందించడానికికూడా యివి తోడ్పడగలవు 'ఈ నిర్ణయంలో తిరుగులేదు భారత దేశానికి సంబంధించినంత వరకూ మరో మార్గంలేదు' అని నెహ్రూ ఉద్ఘాటించారు

ఇక్కడికి వచ్చిన వెంటనే నెహ్రూ మైసూరు రాష్ట్ర కర్షకుల సమ్మేళనములో ప్రసంగిస్తూ దేశం వ్యవసాయ రంగంలో ఎక్కువ అభివృద్ధిని సాధించవలసి ఉందని అన్నారు వ్యవసాయాభివృద్ధి తీవ్రీకృషిజరిగితేగాని పారిశ్రామిక అభివృద్ధి సాధ్యంకాదని ఆయన అన్నారు

దేశ సమస్యల్ని పరిష్కరించాలంటే దేశాన్ని పారిశ్రామికం చేయాలి శాస్త్రం టెక్నాలజీలు లేనిదేకూడా దేశం పురోగమించలేదని ఆయన అన్నారు భారతదేశంలోని పారిశ్రామికీకరణం సుస్థిర వ్యవసాయ ఆర్థిక వ్యవస్థపై ఎక్కువగా ఆధారపడి ఉంటుందని చెప్పవచ్చు గ్రామీణ ఆర్థిక వ్యవస్థ అధికోత్పత్తిపైన కర్షక సమితులపైన ఆధారపడిఉంటుంది ఆధునిక శాస్త్రీయ సాంకేతిక పద్ధతుల్ని అవలంబించడం ద్వారానే అధికాహారోత్పత్తి సాధ్యమౌతుంది

అధికోత్పత్తిని ఎలా సాధించాలో ప్రజల జీవన స్థాయిని ఎలా అధికం చేయాలో కాము కాగా యోచించామని నెహ్రూ అన్నారు మనదేశంలో ఎకరానికి లభించే పంట ప్రపంచంలో కెల్లా తక్కువ అది మంచిది కాదు దానిని రెట్టింపు చేయాలి శాస్త్రీయ పద్ధతులను ప్రయోగిస్తే ఆ విధంగా ఉత్పత్తి అధికం చేయబడగలదు ప్రజలు యిలా కష్టించి పనిచేస్తే ఉత్పత్తిని రెట్టింపు చేయగలరనడంలో కనకెట్టి సందేహం లేదని ప్రధాని అన్నారు

కాను చాల గౌరవించే శ్రీ సి రాజగోపాలాచారి వంటి ప్రముఖ నాయకులు కూడ నాగపూర్ తీర్మానాలను విమర్శించడాన్ని ప్రస్తావించి ఒకరినొకరు ఒప్పించడం అంత తేలికైనదని కాదన్నారు

భూసంస్కరణల సమస్య పరిష్కారానికి నాగపూర్ మహాసభకు ముందే ఒక ఉన్నతాధికార సంఘం నియమించబడిందనీ, దేశమంతటి నుండి ప్రముఖ కాంగ్రెసు నాయకులు అసంఘంలో ఉండి యీ సమస్యను బాగాపరిశీలించి నివేదికను సమర్పించారనీ నెహ్రూ వివరించారు అందువలన నాగపూర్ నిర్ణయాలు అకస్మాత్తుగా గైకొన్నట్టివి కావు ఆర్థిక న్యాయాన్ని కల్గించి అధికోత్పత్తికి దోహదం చేయడమే ఆ నిర్ణయాలలక్ష్యం

శాస్త్రీయ పద్ధతి పేద్యపద్ధతుల్ని అవలంబించక పోతే దేశం వెనుకబడే ఉండిపోతుందని నెహ్రూ అన్నారు 500 లేక వెయ్యి ఎకరాల భూమిలో శాస్త్రీయ పద్ధతి సేద్యాన్ని అవలంబించడం సాధ్యం కావచ్చు కాని అది ప్రజలకు ఆర్థిక, సాంఘిక న్యాయం చేకూర్చాలనే కాంగ్రెసు ఆదర్శానికి విరుద్ధం అందువలన రైతులకు న్యాయంకలగజేస్తూ నే శాస్త్రీయ పద్ధతులద్వారా ఉత్పత్తిని అధికంచేసే మార్గాలను కనుగొనాలి కాంగ్రెసు కొత్తగా ఏమీ చేయడంలేదు అనేక దేశాలలో భూసంస్కరణలు అమలుజరిగినవి జపాన్‌లో కూడ భూమి పరిమితి నిర్ణయించబడింది

సహకారసంఘాలలో రాజకీయాల ప్రవేశం

ప్రమాదకరమని మంత్రి హెచ్చరిక

హైద్రాబాదు, ఫిబ్రవరి 4

సహకారమంత్రి శ్రీ మెహిదీనవాజ్ జంగ్ నేడు పటంచెరువులోని శిబిరం ముగించబడిన సందర్భంలో ఏర్పాటు చేయబడిన సభకు అధ్యక్షత వహిస్తూ రాజకీయవాదులు సహకార సంస్థల్ని స్వార్థ ప్రయోజనానికి వినియోగించుకోవడం ప్రమాదకరమైన అంశమన్నారు

పెట్టుబడిదారులు పారిశ్రామిక వేత్తలు సహకారోద్యమానికి శత్రువులని మంత్రి అన్నారు వీరికి తోడుగా కొందరు రాజకీయవాదులున్నారు- రాజకీయాలను సహకార సంస్థలలోనికి రానివ్వమని ఎం- ఎల్- ఏలు ఎం- పి- లతోసహా రాజకీయ కార్యకర్తలంతా ప్రమాణం గైకొనాలని ఆయనన్నారు- (ఎ- ఎన్- ఎస్)

మంత్రి వి. బసవరాజు అపీలుపై విచారణ

హైకోర్టుచే మరో తేదీకి వాయిదా

హైద్రాబాద్, ఫిబ్రవరి 4

ఆసఫ్‌నగర్ నియోజక వర్గంనుండి శాసనసభకు ప్లానింగ్ మంత్రి శ్రీ వి బసవరాజు ఎన్నిక చెల్లనేరదని ఎన్నికల ట్రిబ్యునల్ యిచ్చిన తీర్పుపై శ్రీ బసవరాజు హైకోర్టుకు పెట్టుకొన్న ప్రత్యేక అపీలు న్యాయమూర్తులు మనోహర ప్రసాద్ శేషాచలపతులతోకూడిన హైకోర్టు డివిజన్ బెంచి ముందుకు వచ్చింది ఆయితే బెంచి అపీలును విచారించక మరో రోజుకు వాయిదా వేసింది

శ్రీ బసవరాజుతో పోటీచేసిన శ్రీ నందేమాతరం రామచంద్రరావు (స్వ) ఎటిషన్‌పై ఎన్నికల ట్రిబ్యునల్ మంత్రి ఎన్నిక చెల్లనేరదని తీర్పు యిచ్చింది

ఉద్యోగుల జీతాల హెచ్చింపుకై విద్యార్థుల సమ్మె

పాట్నా, ఫిబ్ర 4

పశువైద్యులకు అధిక వేతనాల నివ్వాలని కోరుతూ బీహార్ పశువైద్య కళాశాలలోని సుమారు 500 మంది విద్యార్థులు నేడు సమ్మెదేశారు విద్యార్థి సంఘ ప్రధాన కార్యదర్శి నిరాహారదీక్షకు పూనుకొంటాడని ఒక కరపత్రంలో పేర్కొనబడింది

తెలంగాణా జిల్లాలలో 'డి-డే'

బ్రహ్మాండమైన ఊరేగింపులు,సభలు,తీర్మానాలు ముఖ్యమంత్రికి

[మా- వి-]

నిజామాబాద్, ఫిబ్రవరి 4

నిజామాబాదులో డి-డే సందర్భంలో భారీఎత్తున ఊరేగింపు జరిగింది మహిళాపాధ్యాయినులు డి-డే బ్యాడ్జీలను ధరించి ఊరేగింపు ముందు నడిచిరి ఉన్నత పాఠశాలవద్ద జరిగిన బహిరంగసభకు జిల్లా ఉపాధ్యాయ సంఘాధ్యక్షులు శ్రీ రామచంద్రసింగ్ అధ్యక్షత వహించిరి ఉపాధ్యక్షులు శ్రీ గంగారాంరెడ్డి పేకమిటి సిఫారసులలోని లోపములను వివరించిరి అడ్వొకేట్లు శ్రీ హరిహరిరావు రాంజల్కర్ అనంతరెడ్డి తెలంగాణా ఉద్యోగులపట్ల ప్రభుత్వము ప్రదర్శించుచున్న వైఖరి పక్షపాతాల్ని ప్రేమగ పేర్కొనిరి ప్రజాస్వామ్య సోష్టవానికి ఉన్నత స్థాయి విద్యాభివృద్ధికి విద్యారంగంలో గౌరవం క్రమశిక్షణకు మూలమైన ఉపాధ్యాయునికిచ్చు స్థానముపైననే దేశభవిష్యత్తు ఆధారపడి యున్నదని ప్రసంగములలో ఉద్ఘాటించిరి కాన్ అసోసియేషన్ తరపున ఉపాధ్యాయుల, యస్-జి-టి-ల ఉద్యమానికి సంపూర్ణ సహకారము సు హామీ యిచ్చిరి కార్యదర్శి శ్రీ సి- వేంకటరెడ్డి కృతజ్ఞతావందనము సమర్పించిరి జనవరి 27న సోషల్ స్టడీస్' సెమినారుకు హాజరయిన ఆంధ్రప్రాంతపు ఉపాధ్యాయులు తెలంగాణా ప్రాంతపు ఉపాధ్యాయులు పేకమిటి సిఫారసులను ఖండిస్తూ ఒక సంయుక్త ప్రకటన చేశారు శ్రీ గంగారాంరెడ్డి శ్రీ దేశికాచారి పేకమిటి అంశముల పరస్పర వైరుధ్యములను స్పష్టీకరించిరి అయ్యారులో అక్టన్ కమిటీ తరపున ఊరేగింపు సభలు జరిగి తీర్మానము ముఖ్యమంత్రికి పంపబడినది

కరీంనగరు

ఉపాధ్యాయులు యస్-జి-టి-లు బాలుగవ తరగతి ఉద్యోగులు పెద్ద ఊరేగింపు బహిరంగసభలను దీక్షాదినము రోజున జరిపిరి పెక్కుమంది స్త్రీలు యిందు పాల్గొనిరి అడ్వొకేట్ శ్రీ కె-వి- నరసింగరావు అధ్యక్షతను పేకమిటి నివేదికపై చర్చావేదిక జరిగెను శాసనసభాసభ్యులు శ్రీ సి-హెచ్- రాజేశ్వరరావు పాల్గొనుచూ ఉపాధ్యాయులపట్ల ప్రస్తుత ప్రభుత్వ వైఖరిని తీవ్రముగ నిరసించారు డాక్టరు వెంకటరావు, శ్రీ నరసింగరావు, శ్రీ వి- వెంకట్రామారావు జిల్లాశాఖాధ్యక్షులు శ్రీ డి- రామన్నతమ ప్రసంగములలో సెంట్రల్ పేకమిటి సిఫారసుల కనుగుణముగా వేతనములుండవలెననియు ఉపాధ్యాయుల దైన్యమైన ఆర్థికస్థితి తొలగింపబడనంతవరకు విద్యాస్థాయికి రాను రాను మిక్కిలి హానికలుగ గలదని హెచ్చరించారు హనుమకొండ తాలూకా ఉపాధ్యాయ సంఘం తరపున తీర్మానము ముఖ్యమంత్రికి పంపబడింది మెట్టుపల్లిలో జరిగిన కార్యక్రమమునకు తాలూకా నలుమూలల నుండి ఉపాధ్యాయులు, ఉపాధ్యాయినులు హాజరైరి ఉదయము దీక్షాస్వీకారము చేసి పట్టణ మందలి వివిధ వీధులగుండా రెండు మైళ్ళ ఊరేగింపును జరిపి స్థానిక సినిమా హాలులో బహిరంగ సభ జరిపిరి స్థానిక యంయల్, ఎ ఎన్ జి ఓలు, ఉపాధ్యాయులు సభయందు ఉపన్యసించిరి- శ్రీ రాంసింగ్ కృతజ్ఞత తెలిపిరి- తీర్మాన ప్రతి ముఖ్యమంత్రికి పంపబడినది- మంథెనలో యస్-జి ఓలు వాణిజ్య తరగతి ఉద్యోగులు తాలూకా ఉపాధ్యాయులు ఊరేగింపు జరిపిన పిమ్మట శ్రీ యం శంకరరావు అధ్యక్షతన సమావేశముచేసిరి శ్రీ కె విస్సయ్య శ్రీ జి రాజేశ్వరరావు శ్రీ తులసి నారాయణ్, శ్రీ కృష్ణమూర్తి డి-డే ప్రాముఖ్యమును తెలియజేసిరి

(4 వ పేజీ చూడుడు)

న్యూయార్కు తూర్పు తీరంలో విమాన ప్రమాదం. 65 గురి మృతి

న్యూయార్కు, ఫిబ్ర 4

న్యూయార్కు తూర్పు తీరములో లాగార్డియా విమానాశ్రయం చేరువన 67 గురు ప్రయాణీకులు, అయిదుగురు వైమానికులుగల ఒకకొత్త జెట్ విమానం ప్రమాదానికి గురిఅయింది వెంటనే ప్రమాదస్థలానికి వైద్య సౌకర్యాలు అందజేయబడినాయి-

విమాన ప్రమాదంలో చనిపోయిన వారి శవాలు కొన్ని న్యూయార్కు తూర్పువగల నదిలో పడగా వాటిని బయటకు తీశారు వర్షం, మంచుపోకవలన ఈ ప్రమాదం జరిగినటు తెలుస్తున్నది

విమానం నదిలోనే కూలిపోయిందనీ చిమ్మచీకటిలో కేకలు అరుపులు ఆర్తనాదాలు వినిపించాయనీ నదీతీర నివాసులు చెబుతున్నారు

8-9మంది గాయాలతో ఆసుపత్రికి చేరవేయబడినారు ఈ ప్రమాదంలో కనీసం 65 గురైనా చనిపోయిఉంటారని భావించబడుతున్నది

కమ్యూనిటీ అభివృద్ధి శిక్షణ కార్యక్రమం

శిబిరాలు యింకా ఎక్కువగా నిర్వహించబడుతాయిని శ్రీ ఎస్-కె-డే వివరణ

పటన్‌చెర్వులోఏర్పాటుయిన 7 రోజుల శిబిరం ముగింపు

హైద్రాబాద్ ఫిబ్రవరి 4

కమ్యూనిటీఅభివృద్ధి వ్యవహారాల పార్లమెంటు సలహా సంఘ సభ్యుల ఏడురోజుల పరిశీలక శిబిరం యిక్కడకు 20 మైళ్ళ దూరములోనున్న పటన్‌చెర్వువద్ద నేడు ముగించబడింది

హైద్రాబాద్ బొంబాయిరోడ్డులో ఉన్న పటన్‌చెర్వు (కమ్యూనిటీఅభివృద్ధి బ్లాకుకేంద్రం)లో యీ శిబిరానికై 81 డేరాలతో ఒక తాత్కాలిక పట్టణం ఏర్పడింది అందు టెలిఫోన్‌తో సహా అన్నివిధాల ఆధునికసౌకర్యాలు సమకూర్చబడినవి

కేంద్ర కమ్యూనిటీఅభివృద్ధిమంత్రి రాష్ట్ర ప్లానింగ్ మంత్రి, ఏడుగురు పార్లమెంటు సభ్యులు 17గురు రాష్ట్ర శాసన సభ సలహాసంఘ సభ్యులు యీ శిబిరంలో పాల్గొని కమ్యూనిటీ అభివృద్ధి కార్యక్రమం, దానిని అమలు జరిపే సమస్యల్ని చర్చించారు వారు బదుగ్రామాలను సందర్శించి స్థానిక బ్లాకు సమితి సభ్యులతో చర్చలు జరిపారు శ్రమదానంకూడ చేశారు

కేంద్ర కమ్యూనిటీ అభివృద్ధి మంత్రి శ్రీ ఎస్ కె డే యీ శిబిరం కమ్యూనిటీ అభివృద్ధి ఉద్యమంలో నూతనశాఖ్యాయాన్ని ప్రారంభించినదనీ, దాని ఫలితాలు బాలాఉంటాయని అన్నారు

ఈశిబిరంఎట్టినిర్ణయాలకూడా లేదు ఎట్టి సిఫార్సులూ చేయలేదు కాని కమ్యూనిటీ బ్లాకుసమితుల సమస్యల్ని అన్ని రాజకీయ పక్షాలకు సమష్టివేదికలుగాచేసి అధికార, అధికారేతరులు అందు పాల్గొనేటట్లు బ్లాకు సమితుల అభివృద్ధి కార్యక్రమాల్ని విస్తృతం చేయాలనే అంశంపై చర్చలు జరిగినట్లు రాష్ట్ర ప్లానింగ్ అభివృద్ధిమంత్రి శ్రీ వి బసవరాజు అన్నారు-

కమ్యూనిటీ అభివృద్ధి కార్యక్రమములో దేశమంతటా గ్రామాలలోని ప్రాథమిక సభ్యులనే అధికారాలన్నిటిని సంక్రమింపజేయాలని సంకల్పించబడుతున్నట్లు శ్రీ ఎస్-కె-డే పటన్ చెర్వు శిబిరాన్ని సమాప్తం చేస్తూ అన్నారు- దీనికై శిబిరాలను ప్రారంభించడం జరిగింది- అందు తొలి శిబిరమే యిది- ఈవిధంగానే కమ్యూనిటీ అభివృద్ధి కార్యక్రమములో పాల్గొనే అధికార, అనధికార యంత్రాంగం అంతా యీ ఉద్యమాన్ని అర్థంచేసుకోగలదు

సహకారశాఖామంత్రి శ్రీ మెహిదీనవాజ్ జంగ్ యీ ఉత్సవానికి అధ్యక్షత వహించారు

ఈ శిబిరానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేసిన ఏర్పాట్లను శ్రీ డే అభినందించారు

శ్రీయుతులు వి బసవరాజు, ఎం ఆర్- మాల్కానీ ఎం పి వావిలాల గోపాలకృష్ణయ్య ఎం ఎల్ ఏ శ్రీమతి టి లక్ష్మీకాంతమ్మ ఎం ఎల్ ఏ శ్రీ బి ఎస్, మూర్తి ఎం పి కూడ యీ సందర్భంలో ప్రసంగించారు ప్లానింగ్‌శాఖ కార్యదర్శి శ్రీ సి నరసింహం వందన సమర్పణం గావించారు (పి- టి ఐ)

శాస్త్రాన్ని సద్వినియోగం చేయాలి

శాస్త్రవేత్తలకు ప్రధానినెహ్రూ విజ్ఞప్తి

బెంగుళూరు, ఫిబ్ర 4

మానవజాతి చేతులలో ఉన్న "అంతా భయపడే" శాస్త్ర పరికరం ప్రపంచంలో ఏకీకరణను సాధించే పాత్రను నిర్వహించాలని ప్రధాని నెహ్రూ నేడిక్కడ భారత శాస్త్ర సంస్థస్వర్ణోత్సవాల సందర్భంగా ఒక సభలో ప్రసంగిస్తూ అన్నారు

శాస్త్రాన్ని ప్రభుత్వాలు గాక శాస్త్రజ్ఞులే రూపొందిస్తారు గనుక సరియైన మార్గంలోనే శాస్త్రాన్ని రూపొందించాలని నెహ్రూ శాస్త్రవేత్తలకు విజ్ఞప్తిచేశారు

శాస్త్రం మరో మార్గంలో పడితే దారుణ ఫలితాలు సంభవించవచ్చును అందువలన జాగ్రత్తగా కనిపెట్టి చూడాలి, సహజ సంపదలు వ్యర్థం కాని విధంగా సరియైన మార్గంలో శాస్త్రాన్ని రూపొందించడం అవసరం

భారత దేశంలో ఐనుము ఖనిజం ఉత్పత్తి

గత సంవత్సరంకంటె నూటికి 15 వంతులు పెరుగుదల

న్యూఢిల్లీ ఫిబ్రవరి 4

భారత దేశంలో 1958 వ సంవత్సరంలో 5 824 000టన్నుల ఐనుంఖనిజం ఉత్పత్తి అయిందనీ అంతకుముందు సంవత్సరంలో 5,074 000 టన్నులు ఉత్పత్తిఅయిందనీ ఈ సంవత్సరపు ఉత్పత్తి మొత్తం రెండవ సంవత్సరం దానికంటే నూటికి 15 వంతులుఎక్కువనీ భారత గనుల సమాచారశాఖాలయం ప్రకటించింది ఈఉత్పత్తి పెంపుదల ఐనము ఖనిజాన్ని ఉత్పత్తి చేసే అన్ని ముఖ్యరాష్ట్రాలలోనూ సంభవించింది ప్రధాన రాష్ట్రాలైన బీహారు ఒరిస్సాలు వరుసగా 2 242 000 టన్నులు, 2,147 000 టన్నులు ఖనిజాన్ని ఉత్పత్తిచేశాయి- మైసూరు రాష్ట్రంలో 782 000 టన్నులు మధ్యప్రదేశ్‌లో 2,29,000 టన్నులు బొంబాయి రాష్ట్రంలో 149 000టన్నులు ఉత్పత్తిఅయింది

విజయవంతంగా అమెరికాచే రాకెట్ ప్రయోగం

వాషింగ్టన్, ఫిబ్రవరి 4

గత రాత్రి ప్రయోగించబడిన అట్లాస్ మిసిల్ జయప్రదంగా వెళ్ళిందని ప్రెసిడెంటి ఐసెన్‌హోవర్ నేడు ప్రకటించారు-

మృగయావినోద రక్షణ సంఘం

ఏర్పరచాలని వన్యమృగ రక్షణ సంఘం సూచన

హైద్రాబాదు, ఫిబ్ర 4

1958 జులై 26వ తేదీన మద్రాసులో జరిగిన ఆంధ్ర రాష్ట్ర వన్యమృగ రక్షణ సలహా సంఘం ప్రయోగాత్మక చర్యగా విశాఖ జిల్లాకు ఒకమృగయా వినోదరక్షణ సంఘం ఏర్పరచాలని సూచించారు ఈ సూచనను ప్రభుత్వం ఆమోదించి దిగువ సభ్యులతో సంఘాన్ని నియమించింది

అధికార సభ్యులు 1 జిల్లా కలెక్టరు 2 జిల్లా పోలీసు సూపరింటెండెంట్ జిల్లా ఫారెస్టు ఆఫీసరు ఈ సంఘానికి కలెక్టరు అధ్యక్షుడు, ఫారెస్టు ఆఫీసర్ కార్యదర్శిగా వ్యవహరిస్తారు అనధికార సభ్యులు శ్రీయుతులు గుజ్జల రామనాయుడు, (ఎం-ఎల్-ఎ)కందిల శ్రీహరికోట తాలూకా మాచరాజు సూచిరాజు (ఎం-ఎల్-ఎ) గంగరాజు సూడగోలు, చిత్తపల్లి తాలూకా జి- ఇ- డేవిడ్‌సన్ గార్డన్ వు డాక్టర్ కంపెనీ, విశాఖ వి- చంద్రచూడామణిదేవ్ (ఎం-ఎల్-ఎ)కురుపంరాజా పార్వతీపురం తాలూకా ఆర్-ఎస్-ఆర్ ప్రసాదరావు డా॥ వరసాపట్నం

జిల్లాలో వేటకియను రద్దుచేసే ఏర్పాట్లను గురించి చర్చించటం యీ సంఘం వారి ప్రధానకార్యక్రమం సంఘం ప్రధాన కార్యస్థానం విశాఖపట్టణంలో ఉంటుంది

భారతదేశంలో జరుగుతున్న మహోన్నతమైన అభివృద్ధి

రాష్ట్రపతికి పంపిన సందేశంలో పర్యటనను ముగించుకొన్న ఎడింబరోడ్యూక్ ప్రశంస

న్యూఢిల్లీ ఫిబ్ర 4

భారతదేశంలో 14 రోజుల పర్యటనను ముగించుకొని నేటి ఉదయం ఢాకా వెళ్ళినఎడింబరోడ్యూక్ ప్రిన్స్‌ఫిలిప్ రాష్ట్రపతికి ఒక సందేశం పంపుతూ భారత దేశ పర్యటనలో తనపట్ల చూపబడిన ఆదరణకు రాష్ట్రపతికి ఆయనద్వారా దేశ ప్రజలకూ కృతజ్ఞతలు తెలిపారు

'నా పర్యటన చాల కొద్ది రోజులలో ముగిసినా భారత దేశంలో జరుగుతున్న మహోన్నతమైన అభివృద్ధిని చూడగలిగాను ప్రతి రోజూ ప్రజలలోఉన్న ఉత్సాహం నన్ను మరీ ఆకర్షించినది మన ఉభయ దేశాల ప్రగాఢమైత్రి ముందుముందు యింకా యింతోధికంగా పెంపొందగలదని ఆశిస్తున్నాను అని ఆయన పేర్కొన్నారు.

వ్యవసాయ సమస్యల పరిష్కారానికి మార్గం

సహకార సేద్యమేనని ప్లానింగ్ కమీషన్ సభ్యుడు శ్రీమన్నారాయణ స్పష్టీకరణ

న్యూఢిల్లీ ఫిబ్రవరి 4

ప్లానింగ్ కమీషన్ సభ్యుడు శ్రీమన్నారాయణ నేడిక్కడ భారత అడ్మినిస్ట్రేటివ్ సర్వీసు శిక్షణ పాఠశాలలో ప్రసంగిస్తూ భారతదేశ వ్యవసాయ సమస్యల పరిష్కారానికి సహకార సేద్యం ఏకైక మార్గమని అన్నారు అయితే సమష్టి సేద్యానికి దీనికి తేడాను గమనించాలన్నారు

సహకార లేక సంయుక్త సేద్యంలో నిర్బంధం ఏమీ ఉండదు రైతులపై నిర్బంధంగా సహకార సేద్యాన్ని రుద్దాలని ఎవరూ అనుకోవడంలేదు ప్రారంభంలో దేశంలోని అన్ని గ్రామాలలోనూ సర్వీసు సహకార సంఘాల్ని ఏర్పాటు చేయాలని ప్రధాని నెహ్రూ స్పష్టపరిచారు ఇది జయప్రదంగా పనిచేస్తే సంయుక్త సహకార సేద్యానికి దారితీయవచ్చును

సహకార సేద్యానికి ఎవరైనా ఎందుకు అభ్యంతరం చెప్పాలో తనకు కారణం తెలియడంలేదని ఆయన అన్నారు గాంధీజీకూడవ్యవసాయంతో సహ నిర్మాణ పనులన్నీ సహకార ప్రాతిపదికపై జరగాలన్నారని శ్రీమన్నారాయణ అన్నారు

తృతీయ ప్రణాళికను రూపొందించడంలో ఉద్యోగ కల్పనకు ఎక్కువ ప్రాధాన్యం యివ్వబడుతుందని ఆయన అన్నారు ఆ ప్రణాళిక 150 నుండి 200 లక్షల మందికి అదనంగా ఉద్యోగాలను కల్పించాలన్నారు

ఆంధ్రప్రదేశ్-మద్రాస్ సరిహద్దు సర్దుబాటు

లోకసభ బడ్జెట్ సమావేశంలోనే బిల్లు ప్రతిపాదన

న్యూఢిల్లీ ఫిబ్ర 4

ఆంధ్రప్రదేశ్, మద్రాసు రాష్ట్రాల మధ్య సరిహద్దు సర్దుబాట్లకు సంబంధించిన బిల్లు లోకసభ బడ్జెట్ సమావేశంలోనే ప్రతిపాదించబడుతుందని తెలుస్తున్నది

అధికారభాషపై పార్లమెంటు కమిటీ నివేదిక, నిమ్నజాతుల కమిషనర్ నివేదికపైకూడ సభలో చర్చ జరుగుతుంది

రాజస్థాన్, ఎం పి సరిహద్దుల మార్పిడి బిల్లు రాజ్యసభలో ప్రతిపాదించబడవచ్చు

రష్యా పర్యటనకు మాక్మిలన్ ప్రయాణం

బహుశా మార్చిలో వెళ్లవచ్చు

లండన్ ఫిబ్రవరి 4

మాస్కోవెళ్ళి సోవియట్ నాయకుల్ని కలుసుకొనే విషయమై తన పథకాన్ని బ్రిటిష్ ప్రధాని మాక్మిలన్ త్వరలో కామన్సు సభలో ప్రకటిస్తారని తెలుస్తున్నది

ఈ విషయమై ఆయన మిత్రదేశాలతో కూడా సంప్రదిస్తున్నారు సోవియట్ నాయకులతో వ్యక్తిగత సంబంధాల్ని పెంపొందించుకొనేనిమిత్తం బహుశా మార్చి నెలలో ఆయన మాస్కోవెళ్ళవచ్చునని భావించబడుతున్నది

చర్చలకు డల్లెస్ రాక

బ్రిటిష్ ప్రభుత్వంతో చర్చలకుగాను అమెరికా విదేశాంగ శాఖామంత్రి జాన్‌ఫాస్టర్ డల్లెస్ నేడు విమానములో యిక్కడికివచ్చారు చేట మధ్యాహ్నం ఆయన బ్రిటిష్ విదేశాంగమంత్రి సెల్విన్ లాయిడ్ తో చర్చలు ప్రారంభించారు

కాంగ్రెసు ప్రధానకార్యదర్శి

శ్రీ అల్లూరి సత్యనారాయణ రాజు విశాఖపట్నం నుండి నిన్న హైద్రాబాద్ వచ్చారు ఆయన నేడు బయలుదేరి ఢిల్లీ వెడుతారు-

6 వ చేనేత సప్తాహ సందర్భములో

భారత రక్షణ మంత్రి

శ్రీ వి. కె. కృష్ణమీనన్ గారిచే

చేనేత వస్త్ర ప్రదర్శన ప్రారంభము

(ఫిబ్రవరి 7 వ తేదీ ఉదయం 9 గంటలకు)

విజయవాడ గాంధినగరములో జరుగును

ఈ చేనేతవస్త్ర ప్రదర్శనములోనేగాక ఆంధ్ర ప్రదేశ మందంతటనుగల మా అన్ని డిపోలలోను అన్నిరకముల ప్రశస్తమయిన చేనేతవస్త్రములు సరసమయిన ధరలకు

ప్రత్యేకమైన రిబేటుతో అమ్మబడును

కావున మీరొకసారి మా డిపోలను దర్శించి చేనేత గుడ్డలను విరివిగాకొని మన ప్రాచీన చేనేత పరిశ్రమను పోషింప ప్రార్థన

ఆంధ్ర చేనేత సహకార సంఘము

విజయవాడ-2.

ఉపాధ్యాయవార్షికమహాసభలు

ప్రతినిధులకు ఏర్పాట్లు

హైదరాబాదు, ఫిబ్రవరి 4

ఫిబ్రవరి 7 8 తేదీలలో వివేకవర్ధని కళాశాలలో జరుగబోవు ప్రభుత్వోపాధ్యాయ సంఘ వార్షిక సమావేశమునకు యేర్పాట్లు పూర్తి అయినవని ఆహ్వాన సంఘ కార్యదర్శి శ్రీరామనరావు తెలుపుచున్నారు తెలంగాణా ప్రాంతమునుండి యేకాక, ఆంధ్రజిల్లాలన్నిటినుండి డెలిగేట్లు వచ్చి హాజరౌతారు ఎంప్లాయీస్ ఆఫీసులు కాచిగూడ నాంపల్లి, సికింద్రాబాదు ఆర్ టి డి బస్‌డిపో గోషామహాల్ సెంట్రల్ ప్రైమరి స్కూళ్ళలో వెలకొల్పబడినవి డెలిగేట్లకు లాడ్జింగ్ ఏర్పాటు యీ విధముగ నున్నవి ఛాధర్ ఘాట్ ఉన్నత పాఠశాల (వరంగల్ నల్లగొండ జిల్లాలు) గోషామహాల్ ఉన్నత పాఠశాల [ఆదిలాబాదు ఖమ్మం జిల్లాలు], సుల్తాన్ బజారు ఉన్నత పాఠశాల (నిజామాబాదు, మెదక్ జిల్లాలు) నాంపల్లి మాధ్యమిక పాఠశాల (హైదరాబాదుజిల్లా) హనుమాన్ టెకిడి మాధ్యమిక పాఠశాల (కరీంనగర్ మహబూబునగర్ జిల్లాలు) ఆహ్వాన సంఘ సభ్యులు సుహృద్భావన ప్రతినిధులు (వివేకవర్ధని కళాశాల) మహిళా ప్రతినిధులకు గోషామహాల్ ప్రభుత్వోన్నత పాఠశాల సుల్తాన్ బజార్ బాలికలమాధ్యమిక పాఠశాలలందు వసతి యేర్పాట్లు కావింపబడినవి భోజనంయేర్పాట్లుతాజ్‌మహాల్, నియోమైరూరు కేఫ్‌లియందు చేయబడినవి

ఎడింబరోడ్యూక్

దుర్గాపూర్, జంషెడ్‌పూర్ ఉక్కు కర్మాగారాల సందర్శన

కలకత్తా, ఫిబ్రవరి 8

ఎడింబరో డ్యూక్ ప్రిన్స్‌ఫిలిప్ నేటి ఉదయం బయలుదేరివెళ్ళి దుర్గాపూర్ జంషెడ్‌పూర్‌లలో పర్యటించి కలకత్తాకు తిరిగి వచ్చారు

దుర్గాపూరుఉక్కు కర్మాగారాన్ని 45 నిముషాలపాటు ఆయనచూశారు దీనిని బ్రిటిష్ ఇంజనీరింగ్ సంస్థ నిర్మించినది ఆతరువాత తన విమానాన్ని తానేనడుపుకొంటూ డ్యూక్ జంషెడ్‌పూర్ వెళ్ళారు అక్కడ లక్ష మంది ప్రజలు కారులుతీర్చి నిలబడి ఆయనకు స్వాగతమిచ్చారు 25నిముషాలపాటు ఆయన టెల్కో వర్కుపాపు, ఇండియన్ ట్యూబ్ కంపెనీ మున్నగువాటిని చూశారు

సోషలిస్టులు, భిన్నవాద కాంగ్రెసువారి మధ్య చర్చలు

సహకారం నిమిత్తం సాగుతున్నాయట

హైదరాబాదు ఫిబ్రవరి 8

ఆంధ్రప్రదేశ్ శాసనసభలో సోషలిస్టు సభ్యులు భిన్నవాద కాంగ్రెసు సభ్యులమధ్య సహకారాన్ని గురించి ప్రస్తుతం సమాలోచనలు జరుగుతున్నట్లు యీవేళ పార్లమెంటు సోషలిస్టు వర్గనాయకుడు శ్రీపి విజయభాను ప్రకటించారు

సామ్యవాదమే లక్ష్యం అనేసిద్ధాంతాన్ని హృదయ పూర్వకంగా ఆమోదించినప్పుడే ఆ ప్రాతిపదికమీదనే సహకారం వీలవుతుందని ఆయన అన్నారు

మేనేజిమెంటు అకౌంటెన్సీ

మనదేశంలో అమలుతగునని అభిప్రాయం

న్యూఢిల్లీ ఫిబ్రవరి 4

పబ్లిక్ మరియు ప్రయివేటు రంగాలలోగల వాణిజ్య పారిశ్రామిక సంస్థలందు మేనేజిమెంటు అకౌంటెన్సీ విధానంఅనుసరించడంతగునని యునైటెడ్ స్టేట్సును పర్యటించివచ్చినకొందరు సభ్యుల టీము మేనేజిమెంట్ అకౌంటింగ్‌పై సిద్ధంచేసిన నివేదికలో పేర్కొన్నది

భారత ఛార్టెడ్ అకౌంటెంట్స్ ఇన్‌స్టిట్యూట్ కౌన్సిల్ మాజీ అధ్యక్షులు ఎస్ ప్రకాశ్ చోప్రా నిన్న మధ్యాహ్నం కేంద్రవాణిజ్య పరిశ్రమల మంత్రి లాల్ బహద్దర్ శాస్త్రికి ఈ నివేదికను సమర్పించారు

డా॥ రాధాకృష్ణన్ బెంగుళూరు రాక

బెంగుళూరు ఫిబ్రవరి 8

ఉపరాష్ట్రపతి డా॥ రాధాకృష్ణన్ యీవేళ మధ్యాహ్నం విమానంలో యిక్కడికి వచ్చారు గవర్నర్ శ్రీ జయచామరాజ వడయార్ ముఖ్యమంత్రి శ్రీదేవరాజ అర్స్ స్వాగతమిచ్చారు. డా॥ రాధాకృష్ణన్ యీరాత్రి ఇండియన్ సైన్స్ ఇన్‌స్టిట్యూట్ సమావేశంలో పాల్గొని రేపు ఢిల్లీ వెళ్తారు

విళంబి సం॥ పుష్య బ॥ త్రయోదశి
రా 2 41 పూ షా రా 10 32
ఉ వ 8 39 మొ 10-12 వరకు
తె వ 6 2 మొ
(శాలివాహన శకము 16 11-1880)
1959 ఫిబ్రవరి 5 గురువారము

మనశక్తి

"ఇక మనలో ఉన్న శక్తి ఏమిటి? మనం, మనశక్తినే తెలుసుకొని పెంపొందించుకోవడం ఎంతైనా అవసరం అప్పుడే మన భారతదేశం వికసితం కాగలదు మన వద్ద ఒకే ఒకశక్తి ఉంది అదే ఆధ్యాత్మిక శక్తి ఇక్కడ ఆత్మ పరమాత్మపై ఎంతో దృఢమైన విశ్వాసం ఉంది"

--- వినోబా

గోలకొండ పత్రిక

ఫోన్. నెం. 3280

1959 ఫిబ్రవరి 5

గురువారము

భారత సైన్సు ఇన్‌స్టిట్యూట్

మూడు రోజులక్రింద బెంగుళూరులో భారతసైన్సు ఇన్‌స్టిట్యూట్ స్వర్ణోత్సవాలు జరిగినవి

ఈ ఇన్‌స్టిట్యూట్‌కు విజిటర్‌గా నున్నరాష్ట్రపతి డాక్టర్ రాజేంద్రప్రసాద్‌గారు యీ సంస్థకుప్రారంభోత్సవము గావించి నారు ఈ సందర్భమున యీ సంస్థపతాన ముగ్గురికి గౌరవ ఫెల్లోషిప్‌లు కూడ ప్రసాదించబడినవి భారత ప్రధాని శ్రీజవహర్లాల్ నెహ్రూ ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన ఇంజనీయర్ శ్రీవిశ్వేశ్వరయ్య మరియు భారత వైజ్ఞానికులలో అగ్రగణ్యులైన శ్రీ సి వి రామన్‌గారలకు యీ ఫెల్లోషిప్‌లను యిచ్చుట సంతోషకరమైన సంగతి

బెంగుళూరులోని యీసైన్సు ఇన్‌స్టిట్యూట్‌కు యేబది సంవత్సరాలు నిండుట మిక్కిలి హర్షప్రదము మన దేశములోని వైజ్ఞానిక సంస్థలకు యీ సంస్థ సర్వవిధాల శిరోభూషణముగా నున్నది గడచిన యేబది సంవత్సరాలలో యీసంస్థచక్కగా అభివృద్ధి పొందినది కొంతకాలము క్రింద ఈసంస్థ ఇతోధిక అభివృద్ధికొరకు సూచనలు గావించు నిమిత్తము ఒక కమిటి భారత ప్రభుత్వము చేత నియమింపబడి యుండెను ఆ కమిటి వారు పూర్తి పరిశీలన గావించి, కొన్ని విలువగల సూచనలు చేసియుండిరి ఆ సూచనలు చాలమట్టుకు అమలు చేయబడినవని తెలుసుకొనుటకు మిక్కిలి ఆనందించు చున్నాము

ఈ సంస్థను స్థాపించిన గౌరవము తాతా కుటుంబానికిచెందుచున్నది ఈ సంస్థ స్థాపకులైన కీర్తిశేషులు జె యన్ తాతా గారు భారతదేశములో ఆధునిక పారిశ్రామికయుగమునకు గూడ స్థాపకులనినిస్సందేహముగాచెప్పవచ్చును కీర్తిశేషులైన జె యన్ తాతాగారి దూరదృష్టి ఫలితముగా స్థాపితమైన యీ సంస్థకు మైసూరు ప్రభుత్వము సర్వవిధాల సహాయము గావించినది ఆరోజులలో మైసూరు ప్రభుత్వానికి దివానుగా శేషాద్రి అయ్యర్‌గారు పనిచేయుచుండిరి అపారమైన అనుభవము, దూరదృష్టి, రాజనీతిజ్ఞత కలిగిన దివానులు మైసూరు రాష్ట్రానికి లభించియున్నారు ఆదివాన్‌లలో శేషాద్రి అయ్యర్‌గారు చాలగొప్పవారని చెప్పవలసియున్నది ఈ విధముగా స్థాపితమైన యీసంస్థకు తరువాత శ్రీవిశ్వేశ్వరయ్యవంటిసాంకేతిక నిపుణుల ప్రోత్సాహ, సహకారాలుపూర్తిగా లభించియున్నవి ఈ సంస్థకు డైరెక్టర్లుగా పనిజేసినవారిలో డాక్టర్ సి వి రామన్, డాక్టర్ జె సి ఘోష్ వంటి గొప్ప విజ్ఞాన వేత్తలు కలరు

ఆ నాడు ఆరుగురు, అధ్యాపకులు మరియు ఇరువదినాలుగుమంది విద్యార్థులతో ప్రారంభమైన యీ వైజ్ఞానిక పరిశోధనా సంస్థ యీ నాడు నూటయేబదియేడు మంది అధ్యాపకులతో అయిదు నూర్లమందికి పైచిలుకు విద్యార్థులతో అభివృద్ధి చెందియున్నది ఈ సంస్థకు కేంద్ర ప్రభుత్వము గూడ తగినంత సహాయము జేయుచున్నది ఇది వైజ్ఞానికయుగము మనదేశములో బ్రహ్మాండమైన ప్రాజెక్టు నిర్మాణము జరుగుచున్నది వీని కొరకుసైన్సుమరియు టెక్నాలజీరంగాల్లోఅనుభవజ్ఞులైనప్రతిభావంతులు కావలసి యున్నది ఇప్పటివరకు, యీ పరిశోధనా సంస్థలో శిక్షణ పొందినవారు మన దేశములోని వివిధ ప్రణాళికలలో పనిజేయుచు, తమ కర్తవ్యమును చక్కగా నిర్వహించు చున్నారు ఈ నాడు మనకు సాంకేతిక నిపుణులలోటు చాల యెక్కువగా నున్నది కొన్ని ప్రత్యేకమైన సాంకేతిక కార్యాలను నిర్వహించుటకు మనకు తగినవారు లభించుటలేదు రేపు మన ఉక్కు పరిశ్రమా గారాలు, మరియు ఇతర పారిశ్రామిక, వైజ్ఞానిక సంస్థలుపనినిప్రారంభించినప్పుడు ఇంకను మనకు సాంకేతిక నిపుణులు ఎందరో కావలసి యుండును ఇటువంటివారిని సిద్ధము చేయుట కొరకు యీ సంస్థలో ప్రత్యేకకృషి జరుగుచున్నది భారత దేశాభ్యుదయమునకు అత్యంత ఉపయుక్తమైన యీ సంస్థ ఇతోధికముగా అభివృద్ధి పొందగలదని ఆశించుచున్నాము

కుష్ఠువ్యాధి పరిశోధనా కేంద్రం

మద్రాసుకు సమీపంలో స్థాపించాలనే సంకల్పం

మద్రాస్ ఫిబ్రవరి 4

మద్రాసుకు సమీపంలో కుష్ఠు పరిశోధనా కేంద్రాన్ని ప్రారంభించడంలో ప్రజా సహకారాన్ని డాక్టర్ ఎ లక్ష్మీపతిగారు అభ్యర్థించారు వడక ఒక్కంటికి రు 2 వందల చొప్పున పాలీనా అయోఇంజక్షను కేంద్ర ప్రభుత్వం భరించగలదని రాష్ట్ర ప్రభుత్వం ఈ పరిశోధనాకేంద్ర నిర్మాణమునకు అయ్యేఖర్చుల భరించాలని లేదా ప్రజలయినా విరాళాల యివ్వాల్సి ఉంటుందని తెలిపారు

రాష్ట్ర ప్రభుత్వాలు భారతీయ వైద్య విధానాలలో పరిశోధనా కార్యక్రమాలు ప్రారంభించాలని వీరు కోరారు తాము వివిధ రాష్ట్రాలలో 'భారతీయవైద్య' పరిశోధనా కేంద్రముల స్థాపనకయి దోహదముగా ఉండుటకు ధన్యంతగి నిధిని ప్రారంభించామన్నారు

నాటక కళోన్నతికి మూడు సూత్రాలు

ఆంధ్ర నాటక కళాపరిషత్తు ప్రత్యేక ఉత్సవాల్ని ప్రారంభిస్తూ హెర్బర్ట్‌మార్షల్ సూచన

(మా విలేఖరి)

హైదరాబాదు ఫిబ్రవరి 4

ఏకళయినా అభివృద్ధి చెందినప్పుడే సంపూర్ణత్వ సిద్ధి చెందినట్లే ఔత్సాహిక బృందాల కృషి ప్రాతిపదిక కృషిమాత్రమేనని యావత్తుశక్తి సామర్థ్యాలనూ సమయాన్ని వినియోగించి పాటుపడగల వృత్తి బృందాలు ముఖ్యమనీ యీ ఉదయం ఎగ్జిబిషన్ థియేటర్‌లో ఆంధ్ర నాటక కళా పరిషత్తు ప్రత్యేక మహాసభల్ని ప్రారంభిస్తూ బొంబాయి నాట్యఅకాడమీ ప్రిన్సిపాల్ హెర్బర్టు మార్షల్ అభిప్రాయం వెల్లడించాడు

నాలుగుదినాలు కొనసాగే ఆంధ్ర నాటక కళాపరిషత్తు ప్రత్యేక మహాసభలు ఆంధ్ర ప్రదేశ్ నాట్యసంఘం నిర్వహణలో రాష్ట్ర సంగీత నాటక అకాడమీ అఖిలభారత పారిశ్రామిక ప్రదర్శనసంఘాల సంయుక్తాధ్వర్యాన నటరాజపూజ శ్రీమతి ఎం పేరిందేవి ప్రార్థనలతో ప్రారంభమయ్యాయి ఆంధ్రనాటక కళాపరిషత్తు ప్రధాన కార్యదర్శి శ్రీ వసల సూర్యనారాయణరావు ప్రముఖులను వేదికపైకి ఆహ్వానించారు

ఆంధ్ర ప్రదేశ్ నాట్యసంఘం అధ్యక్షులు డా॥ ఎం చెన్నారెడ్డి [ఎం ఎల్ ఎ] స్వాగతోపన్యాసమిచ్చారు కళారాధనలో ఎంతఆవేశం ఉద్రేకం చూపినా కళాభివృద్ధి సాధ్యమేమోగాని కడుపునిండదు కాబట్టి ఆయా నాటక సంస్థలకు ప్రాతిపదిక ప్రోత్సాహాన్ని కల్పించేందుకు యీ యేడు నగదు బహుమతులను ఏర్పాటు చేశామనీ సాంఘిక నాటకాలనే కాక పౌరాణికాలనుకూడా ప్రోత్సహిస్తూ మరోవిభాగం ఏర్పరచామనీ ఆయన తెలియజేశారు-

సమావేశానికి ఆర్థికమంత్రి శ్రీ కాసు బ్రహ్మానంద రెడ్డి అధ్యక్షతవహించారు ఆయన తన అధ్యక్షోపన్యాసంలో రంగస్థలప్రాధాన్యాన్ని ప్రాశస్త్యాన్ని అంగీకరించి దాని అభివృద్ధికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇతోధికసహాయం చేయవలసిన అవసరతను పేర్కొన్నారు ఎనిమావల్ల నాటకరంగం చెడిపోతే దనీ ఈరెండూ పరస్పర మారకాలు కావు పూరకాలేననీ ఆయన భావించారు రంగస్థల ప్రదర్శనల ద్వారా ప్రజల అభిరుచిని పెంచాలనీ స్థాయిని దిగజార్చరాదనీ ఆయనసూచించారు

రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాద్ నగరంలో త్వరలో నేషనల్ థియేటర్ నిర్మాణానికి పని ప్రారంభించ నున్నట్లు మంత్రి శ్రీ బ్రహ్మానంద రెడ్డి సభికుల రంగస్థల వేదికనుండి మరోసారి ప్రకటించారు

ఆంధ్ర నాటక కళాపరిషత్తు అధ్యక్షులు శ్రీ మేకా రంగయ్యప్పారావు [ఎం ఎల్ ఏ] నాటకాల నిర్వహణలో రంగస్థల నిర్మాణకృషిలో తాము ఎదుర్కొన్న కష్టనష్టాలను ప్రస్తావించారు ఆంధ్ర నాటక కళా పరిషత్తు గత 90 సంవత్సరాలుగా ప్రాచీన సంప్రదాయంగా ఆంధ్రులకు అభిన్న నాటకకళ పునరుద్ధరణకు ఎలా కృషి చేస్తున్నదీ వివరిస్తూ ఒకలోచర్ ప్రచురిస్తున్నామని ఆయన తెలిపారు

బొంబాయి నాట్యఅకాడమీప్రిన్సిపాల్ హెర్బర్టుమార్షల్ తన ప్రారంభోపన్యాసంలో రంగస్థలాభివృద్ధికి గాను మూడు ప్రధాన సూచనలు చేశారు

తనకు అధికంగా భారత దేశంతో సాన్నిహిత్యం ఉన్నదనీ తిలక్‌రోజుల్లో ఒక కాంగ్రెసు పక్షితో పనిచేయడం ఆ పిమ్మట కృష్ణమీనన్‌తో కలిసి కాంగ్రెసు సాంస్కృతిక దళాలను సంఘటిత పరచడం జరిగిందనీ బొంబాయిలో యిప్పుడు నాట్యసంఘం శిక్షణ కళాశాలను నడుపుతూ వివిధ రీతుల నాటక విశేషాలను గమనించగల అవకాశం లభించిందనీ హెర్బర్టుమార్షల్ గ్రహించాడు

హెర్బర్టు మార్షల్ చేసిన మూడు సూచనలు ఇవి

ఒకటి ఇతర దేశాలకు మించిన ఒక నాటక రంగస్థల సంప్రదాయం భారతదేశానికి ఉంది రెండువేల సంవత్సరాల క్రితమే చాల వివరణపూర్వకంగా భరతముని నాట్యశాస్త్రంరచించిఉన్నాడు- అందులో రంగస్థల నిర్మాణాన్ని గురించి చాల విశేషాలు తెలిపాడు ఆ నాట్యశాస్త్రాన్ని బాగా అవలోకించి దాన్ని నవీనంగా అనుసరించుకోవాలి ఇతరానుకరణలు వద్దు ముందు నాట్యశాస్త్రంలో ఏమున్నదో తెలుసుకొని ఆ రకంగా అనుసరించి రంగస్థలాన్ని అభివృద్ధి పరచుకోవాలి రెండు కళఅభివృద్ధికి ప్రొఫెషనల్ స్థాయిని అందుకోవాలి ప్రొఫెషనల్ స్థాయిఅంటే యావత్తు శక్తి సామర్థ్యాలను సమయాన్ని కళకై వినియోగించి ప్రజలను అలరించి తద్వారా తాను జీవించడం, అదే వృత్తిగా పెట్టుకోడం ఆటువంటి స్థాయిలో నాట్యబృందాలు ఏర్పడాలి మూడు శిక్షణ సంస్థ అవసరం

ఇన్నింటినీ అమలు జరిపినప్పుడు ప్రజలను సంతోషపరుస్తూ స్థాయి తగ్గకుండా చూసుకోడం రంగస్థలానికి ఉన్నసమస్య అనికూడా హెర్బర్టు మార్షల్ అన్నాడు రంగస్థలాభివృద్ధి కయి విద్యతోపాటు థియేటర్ విజ్ఞానాన్నికూడా అందజేయాలనీ బాల రంగస్థల ఉద్యమాన్ని నిర్వహించాలి కూడా ఆయన సూచించాడు

సాయంత్రం 3 గంటలకు బొంబాయి నాట్యసంఘం ప్రధాన కార్యదర్శి శ్రీమతి ఐదాలోబో నాందీ వాక్యంతో పరిషత్తు నాటకాల పోటీ కార్యక్రమాలు ప్రారంభించబడ్డాయి

జర్మను సమస్యపై రష్యా ప్రతిపాదన

యుగోస్లావియా సమర్థన

బెల్‌గ్రేడ్ ఫిబ్ర 4

జర్మన్ శాంతి సంధిని గురించిన రష్యా ప్రతిపాదనను యుగోస్లావియా ప్రభుత్వం బలపరిచింది- జర్మనీసమస్య పరిష్కారం కావడానికి ఉభయ పక్షాలు కొంత కొంత రియాయతీల్ని ప్రకటించుకోడానికి పూనుకోవాలని కూడా యుగోస్లావియా ప్రభుత్వం ప్రకటించింది-

రష్యా ప్రతిపాదన ప్రయోజనకరమైనదిగానేఉన్నదని భావిస్తూ యుగోస్లావియా ప్రభుత్వం జర్మన్ ప్రజలు అంగీకరించకుండా వారు పాల్గొనకుండా ఏ పరిష్కారమార్గాన్ని అవలంబించదలచినా కొత్తసమస్యలకు బరోపాభద్రత దెబ్బతినే పరిస్థితికి దారితీస్తుందని యుగోస్లావియా ప్రభుత్వ ప్రకటనలో ఉంది-

అగ్రరాజ్యాలు కూడా జర్మనీ పునరేకీకరణకు సానుకూలమయ్యే పద్ధతి అవలంబించాలని యుగోస్లావియా భావించింది-

ఈ ప్రకటనను యుగోస్లావియా ప్రభుత్వం రష్యా ఛార్జ్‌డి అఫేర్స్‌కు అందజేసింది-

నాసర్‌పై సోవియట్ కుట్ర?

ఐక్య అరబ్ రిపబ్లిక్ అధ్యక్షుడు నాసర్‌ను హత్యచేయడానికి రష్యా తలపోస్తున్నదని యుగోస్లావియా ప్రభుత్వం నాసర్‌ను హెచ్చరించినట్లు వెల్వడినవార్త నిరాధారమని కూడా నిన్న యుగోస్లావియా ప్రభుత్వం ఖండన ప్రకటన చేసింది- ఈ వార్త ఎగ్గుడిచి చెప్పకొట్టడానికిచేసిన ప్రయత్నమని వ్యాఖ్యానించబడింది-

ప్రిన్సుఫిలిప్ పాక్ పర్యటన ప్రారంభం

కలకత్తా నుండి ఢాకాచేరిక

ఢాకా ఫిబ్ర 4

డ్యూకాఫ్ ఎడింబరో ప్రిన్స్‌ఫిలిప్ యీ ఉదయం కలకత్తానుండి యిక్కడికి వచ్చారు ఆయన ఢాకాలో నేడొక్కరోజు ఉండి రేపు ఉదయం కరాచీకి వెళ్తారు

నేడు ప్రిన్స్‌ఫిలిప్ యిక్కడికిరావడంతో ఆయన పాకిస్తాన్ పర్యటన ప్రారంభమైంది

తేజ్‌గావ్ విమానాశ్రయంలో ప్రిన్స్‌కు ఘనస్వాగతం ఇవ్వబడింది

వై ఎంసిఏ లోకజ్ఞానపు పోటీల ఫలితాలు

హైదరాబాద్, ఫిబ్రవరి 4

హైదరాబాదు వై-ఎం-సి-ఏ ఆధ్వర్యాన లోకజ్ఞానపు పోటీలు మూడవ సంవత్సరం జరిగినప్పుడు 15 పాఠశాలలు 11 కాలేజీలనుండి 130 మంది విద్యార్థులు హాజరయ్యారు

పాఠశాల విద్యార్థుల్లో ప్రథమ బహుమతి శ్రీధరన్ [బిటల్ ఫ్లవర్ హైస్కూలు] ద్వితీయ బహుమతి శ్రీ ప్రకాశ్ [మహబూబ్ కాలేజి హైస్కూలు] తృతీయ బహుమతి శ్రీ అలోకిగంగూలీ [సెయింట్ జార్జి గ్రామర్ స్కూలు]కి లభించాయి రోలింగ్ ట్రాఫీ బిటల్ ఫ్లవర్ హైస్కూలుకు చెందినది

కాలేజి విద్యార్థుల్లో ప్రథమ బహుమతి శ్రీమధుసూదన్ [నిజాంకాలేజి] ద్వితీయ బహుమతి కుమారి ప్రమీలా మీనన్ [నిజాం కాలేజి], తృతీయ బహుమతి శ్రీఎ-ఎం నాట్యా [నిజాం కాలేజి]కు లభించాయి రోలింగ్ ట్రాఫీ నిజాం కాలేజి గెల్చుకుంది బహుమతి ప్రదానం తేదీలు తర్వాత వెల్లడించ బడుతాయి

భవిష్యత్తుపై విశ్వాసంతో కన్నకలలు నిజమౌతున్నాయి

భిలాయ్ ఉక్కు కర్మాగారాన్ని ప్రారంభిస్తూ రాష్ట్రపతి డా॥ ప్రసాద్ ఉద్ఘాటన

భిలాయ్, ఫిబ్రి 4

రాష్ట్రపతి డా॥ రాజేంద్రప్రసాద్ 131 కోట్లవిలువగల భిలాయ్ ఉక్కు కర్మాగారానికి నేడు ప్రారంభోత్సవం జరిపారు- సోవియట్ రష్యా సహాయంతో ఏర్పాటయిన ఈపెద్దకర్మాగారంలోని మూడు కొలుములలో ఒక మరకొలిమిలో కరిగిన ఇనుమును నేడు రాష్ట్రపతి మీటనొక్కి విడుదల చేయడంతో ప్రారంభోత్సవం జరిగింది- వేలాది ప్రజలు ఈఉత్సవాన్ని అత్యుత్సాహముతో తిలకించారు

గత రెండు దినాలుగా రాష్ట్రపతి డా॥ ప్రసాద్ ప్రారంభోత్సవం జరిపిన ప్రభుత్వ కర్మాగారాలలో ఇది రెండవది నిన్న రాష్ట్రపతి రూర్కెలాలో ఉక్కు కర్మాగారాన్ని ప్రారంభించిన విషయం పాఠకులు తెలిసినదే

భిలాయ్ మరకొలిమికి ప్రారంభోత్సవం చేస్తూ రాష్ట్రపతి డా॥ప్రసాద్ ప్రస్తుత పరిస్థితికి అసలు ఉండవలసిన పరిస్థితికి మధ్యగల వ్యత్యాసానికి నేడు వంతెన కట్టబడింది అన్నారు ఎన్ని కష్టాలున్నా ఎదుర్కొని పురోగమించాలన్న జాతి దృఢ నిర్ణయాన్ని భవిష్యత్తు పట్లగల విశ్వాసాన్ని ఈప్రస్తుతమైన కర్మాగారాలు వాటిచిహ్నాలు వెల్లడిస్తున్నాయి, అదే జాతి ప్రగతికి కార్యాచరణలు అని కూడ రాష్ట్రపతి డా॥ రాజేంద్రప్రసాద్ ఉద్ఘాటించారు

నిన్నటి రూర్కెలా వేటి భిలాయ్ యీ రెండూ భారతీయ పారిశ్రామికీకరణచరిత్రలో అజరామరంగానిలువగలవని ఆయన పేర్కొన్నారు మన దైనందినావసరాలకు మన అభివృద్ధి పరిశ్రమలకూ అవశ్యకమైనటువంటి ఉక్కును సప్లయిచేయగల యీరెండు కర్మాగారాలూ మన జాతి కలలను ఋజువుపరచ గలగుతున్నాయని రాష్ట్రపతి ఉద్బోధించారు

గత మూడు సంవత్సరాల పైబడి భిలాయ్ కర్మాగారాన్ని నిర్మించడంలోను అక్కడి కాలనీని ఏర్పరచడంలోను పనిచేసిన జాతీయ విదేశీయ కార్మికులు నిపుణులను రాష్ట్రపతి అభినందించారు ఈకర్మాగార నిర్మాణానికి తోడ్పడి పరికరాలు యంత్రాలు సరఫరా చేసిన రష్యా ప్రభుత్వానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు

భారతీయ నిపుణులచే నిర్మింపబడిన యంత్రాలన్నీ కూర్చబడిన మొదటి భారీ కర్మాగారం భిలాయ్ ఒక్కటే, ఇక్కడ భారతీయులే పనిచేస్తున్నారు వీరిపై సోవియటు నిపుణులు పర్యవేక్షకులుగా ఉంటారు ఈ కర్మాగారానికి 60 మైళ్ళదూరములోఉన్న కొత్తగని రాజారా నుండి ముడిఇనుము సప్లయి అవుతుంది 12 మైళ్ళ దూరములో ఉన్న నందిని నుండి సున్నపురాయి బిహార్ మధ్యప్రదేశ్ (కోర్బా) ల నుండి బొగ్గు సరఫరా అవుతాయి

రాష్ట్రపతి డా॥ ప్రసాద్ ప్రసంగిస్తూ ఈనాటి పారిశ్రామికీకరణలో ఉక్కు ప్రాధాన్యాన్ని వివరించారు ఉక్కు దైనందిన ప్రధానావసరమైందనీ భారతీయుల జీవన స్థాయిని అభివృద్ధి పరచాలన్న దీక్షలో యిదొక భాగమేనని కూడా ఆయన అన్నారు

ప్రారంభోత్సవంలో సాల్గొంటూ యంత్రాలను నడపడానికి అవసరమైన వారికి తప్ప మిగిలిన అందరికీ యీ వేళ భిలాయ్‌లో సెలవు ప్రకటించబడింది వీధులు, దుకాణాలు అన్నీ అలంకరించ బడ్డాయి హిందీ రష్యా భాషల్లో స్వాగత ద్వారాలు ఏర్పాటు చేయబడ్డాయి

ఈ సమావేశానికి హాజరు కావలసి ఉన్న సోవియటు రాయబారి పొనోమెరెంకో ఆయన విమానం వాతావరణం బాగు లేనందున మాస్కోనుండి వస్తూ తాష్కెంట్‌లో ఆగిపోయిన కారణంగా భిలాయ్ చేరుకోజాలకపోయాడు ఆయన బదులుగా రష్యా రాయబార కార్యాలయంలోని ఆర్థిక వ్యవహారాల సలహాదారు విక్టర్ జెగేయర్ హాజరయ్యారు

రాష్ట్రపతి డా॥ రాజేంద్రప్రసాద్‌కు కేంద్ర మంత్రులు - ఉక్కుశాఖలమంత్రి సర్దార్ స్వర్ణసింగ్ స్వాగత మిచ్చారు

దారిద్ర్యాన్ని నిర్మూలించాలన్న ఇండియా కలలు నిజమౌతున్నాయని ఆయన పేర్కొన్నారు భిలాయ్ నవ భారత జాతీయ దేవాలయాల్లో మరొకటి అని ప్రధాని నెహ్రూ అన్న మాటల నాయన ప్రస్తావించారు భిలాయ్ కర్మాగార స్థాపనలో భారత రష్యన్ నిపుణులు చూపిన సహకారాన్ని కృషిని ఆయనఅభినందించారు రైల్వే శాఖను మధ్యప్రదేశ్ ప్రభుత్వాన్ని ప్రశంసిత ప్రస్తుత జనరల్ మేనేజర్లను ఇతర నిపుణులను కూడా ఆయన అభినందించారు-

సోవియట్ చీఫ్ ఇంజనీర్ రోబెంకో ఇక్కడ ప్రధానానికి గురైమృతి చెందడంపట్ల ఆయన విచారాన్ని వెల్లడించారు

భారతదేశం

1- ఫ్యాక్టరీ స్థలాన్ని తెలెలు చేయడం-

2 పునాదులకు పనికివచ్చే స్థల నిర్ణయాన్నిగురించిన ప్రాథమిక పరిశీలన-

3- సోవియటు నిపుణుల అజ్మాయిషీ క్రింద యంత్రనిర్మాణం స్థాపన కలాపాలు-

4- రష్యా నుంచి భారత దేశానికి వచ్చిన సామగ్రిని రేవులనుంచిఫ్యాక్టరీ స్థలానికి చేరవేత దేశంలో లభించే యంత్ర పరికరాల సేకరణ-

5- రోడ్లు, రైలుబాట్లు, వసతివాడ నిర్మాణం-

6- ఉక్కు ఫ్యాక్టరీ సరిహద్దువరకూ నీరు విద్యుచ్ఛక్తి సరఫరా ఏర్పాట్లు-

7- ఖనిజాలగనులు సున్నపురాయి క్వారీల అభివృద్ధితోసహా అన్ని ముడి సరుకుల సప్లయి-

ఒక భారతీయ చీఫ్ ఇంజనీరు అనేకమంది ఇంజనీర్ల సహకారంతో అక్కడ నిర్మాణ కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు- ఈ ఫ్యాక్టరీ నిర్మాణంపై సాంకేతిక అజ్మాయిషీకి భారతీయ సిబ్బందికి శిక్షణ యివ్వడంలో సహాయ పడడానికి సోవియటు రష్యా ప్రభుత్వం అర్హతలు గలిగిన ప్రతిభావంతుడైన ఒక చీఫ్ ఇంజనీరును పంపింది- అనేకమంది రష్యన్ ఇంజనీర్లు ఆయనకు సహాయపడుతున్నారు -

రష్యా సప్లయిచేసిన ప్రధాన యంత్రం యితర పరికరాలు పనిచేయడం విషయంలో రష్యా పూచీ యిచ్చింది- ఈ ఫ్యాక్టరీ పనిచేయడం ప్రారంభించినప్పటినుంచీ మూడు సంవత్సరాల వరకూ భారత ప్రభుత్వం కోరిన సాంకేతిక అజ్మాయిషీ నిర్వహణకూ, పలహా లివ్వడానికి చాలినంతమంది ప్రతిభావంతులను కూడ రష్యా సమకూర్చగలదు

ఈ ఫ్యాక్టరీ ప్రధాన భాగాలకు సంబంధించిన సివిలు ఇంజనీరింగు పని రెండు భారతీయ సంస్థలకు అప్పగించారు- ఇతర చిల్లర పనులు ప్రభుత్వశాఖ ద్వారానూ లేక చిన్న కంటాక్టర్ల ద్వారానూ నిర్వహిస్తున్నారు- కొన్ని ఉక్కు నిర్మాణాలకు భారతీయ సంస్థలు వినియోగించారు మిగిలిన ఉక్కు నిర్మాణాలూ, విద్యుచ్ఛక్తి ఏర్పాట్లతో యితర యంత్ర పరికరాలను అమర్చడం మొదలైన పనులను ప్రభుత్వశాఖ పరంగా భారతీయ ఇంజనీర్లు నిర్వహిస్తారు

దేశ ఆర్థిక స్వాతంత్ర్యానికి కృషి

శ్రీమతి ఇందిరాగాంధి వివరణ

అలహాబాదు ఫిబ్ర 4

భారత జాతీయ కాంగ్రెస్ అధ్యక్షురాలిగా ఎన్నికయిన శ్రీమతి ఇందిరాగాంధి ఇక్కడికి 78 మైళ్ళ దూరంలోగల ఫతేపూర్‌లో జరిగిన బహిరంగసభలో ప్రసంగిస్తూ కాంగ్రెసు అధ్యక్షురాలుగా తాను నిర్వహింపవలసిన బాధ్యతలు ఏమిటో ఎరిగి ఉన్నామని దేశ ఆర్థిక స్వాతంత్ర్యానికై తాను కృషి చేయగలమని వివరించారు-

కాంగ్రెస్ అధ్యక్షస్థానం సుఖమైన ఆసనం కాదు- సంస్థ సైనికురాలిగా నేను ఈ బాధ్యతను నిర్వహించడానికి అంగీకరించాను- దేశానికి సేవచేయగలను అని ప్రకటించారు-

బెంగుళూరుకు నెహ్రూ ఆగమనం

బెంగుళూరు ఫిబ్ర 4

భారతీయ సైన్స్ ఇన్‌స్టిట్యూటు స్వర్ణోత్సవాల సందర్భంగా కార్యక్రమాల్లో పాల్గొనడానికి ప్రత్యేక విమానంలో ప్రధాని శ్రీ నెహ్రూ యీ మధ్యాహ్నం 11-30కలకు బెంగుళూరు వచ్చారు-

మైసూరు గవర్నర్ శ్రీ జయచామరాజేంద్ర

నేటిధరలు

మెసర్స్ కళ్వసూర్యనారాయణ మర్చంట్ అండ్ కమీషన్ ఏజంట్స్ ఉస్మాన్‌గంజ్ హైదరాబాదు
ఫోన్ 4412

హైదరాబాదు మ ఫిబ్రవరి 4

40 రేర్లు	ఎల్లా ఒక్కంటికి
గోడ్డ బియ్యం	58 8-0 58-0-0
సెంబ్లా కొ॥	54 0-0 56-0-0
సాంబ్లా పా॥	66-0-0 68-0-0
కొత్త సాంబార్లు	58 0-0 60-0-0
మాగలు	32-0-0 42 0-0
వరంగల్ సాం॥ పా॥	68-0-0 72-0-0
కందులు పెద్దవి కొ॥	66-0-0 67-0-0
కందులు చిన్నవి కొ॥	58-0-0 62 0-0
మిరుములు	57-0-0 59-0 0
పెసగలు కొ॥	69-0-0 70-8-0
తెల్లం	48-0-0 54 0-0
పెసర్లు కొ॥	58-0-0 62-0-0
తెల్లశొన్నలు	42-0-0 45-0-0
పచ్చశొన్నలు	36-0-0 37-0-0
మిరపకాయలు	120-0-0 180-0 0
పసుపు	50-0-0 56-0-0
వుల్లిగడ్డ కొ॥	12-0-0 19-0-0
చింతపండు కొ॥	65-0-0 77-0-0
వల్ల పులువలు	86-0-0 87-0-0
తెల్లనువ్వులు	85-0-0 100-0-0
పద్దలు	40-0-0 44-0-0
జోధన్ పెక్కర(వ॥18)	90-0 91-0-0
పెద్ద కందివప్పు	91-0-0 94-0-0
చిన్న కందివప్పు	88-0-0 84-0-0
పెవగవప్పు	86-0-0 87 0-0
పెసరవప్పు	82-0-0 86-0-0
మినువవప్పు	77-0-0 80-0-0
బంకపిండి	78-0-0 80-0-0
అముదాలు	62- 0 62-8- 0
ఇలాతికాయ	51-8-0 54-0-0
యెర్రనువ్వులు	88-0-0
యెర్రబొబ్బర్లు	52-0-0
12 రేర్ల	
అల్లం	6-8-0 7-0-0
యెల్లిగడ్డ	6-0-0 8-4-0
పల్కునూనె	16 [illegible] 0
అలుగడ్డలు	8-12-0 4-0-0

ఈ పదారము యీ రోజు అయిన ధరలు వ్రాయించినాము గిట్టిన వరుకులు పంపవచ్చును తెప్పించుకోవచ్చును

ఘనాలో టెక్స్‌టైల్ పరిశ్రమ స్థాపన

అక్రా ఫిబ్రవరి 4

అదిస్ అబాబాలోని ఇండో ఇథోపియన్ టెక్స్‌టైల్ పరిశ్రమ డైరెక్టర్ వేణుగోపాల్ ఘనాలో టెక్స్‌టైల్ పరిశ్రమ స్థాపనకై వచ్చారు తతన్ని ఘనా ప్రభుత్వం ఆహ్వానించినది-

జీతాలు పెంచాలంటే కోట్లుకొలది డబ్బుకావాలి

దుగ్గిరాల గ్రామంలో శ్రీ విద్యామంత్రి పర్యటనం

[స్వ- వి]

తెనాలి, ఫిబ్ర 4

మహాత్ముడు కోరిన రాజ్యం స్థాపించాలని నా వుద్దేశ్యము న్యాయంగా ప్రజాసేవ చేయాలని నా వుద్దేశ్యం గాంధీజీ కనిన కలలు యథార్థంచేయాలనే నాయకుడు మనకు దొరకినాడు ఆయనే శ్రీ జవహర్‌లాల్ నెహ్రూ ఆయన విధానాలు భావిపౌరులకు పునాదులు వేసేవిగానున్నవి ఈనాడు వేసే పునాదులపైనే మన పిల్లల భవిష్యత్తు ఆధారపడియున్నది విమర్శలు మానవ సహజము గాని మంచి చేసినప్పుడు విమర్శించుట తగదు ధర్మంగాదు పంచవర్ష ప్రణాళికను సరియైన పద్ధతిలో నిర్వహించాలి మన పంచవర్ష ప్రణాళికలో అన్నిటి అభివృద్ధికి అవకాశము కల్పించాడు వాని అభివృద్ధికి ధనము కావాలి దానికిగాను పొదుపు వుద్యమములో ధనము దాచాలి ఈనాడు జీతాలు పెంచాలంటే కొన్ని కోట్లు కావాలి విద్యాశాఖలో రూ 5/-లు పెంచితేనే కొన్ని లక్షలు అయినవి ఇంకా జీతాలు పెంచాలంటే ఇంకా కావాలి' అని ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖామాత్యులు శ్రీ యస్ బి పి ఎట్టాకి రామారావుగారు ఇచ్చటికి 8 మైళ్ళదూరంలోని దుగ్గిరాల గ్రామములో ప్రాంతీయ గ్రంథాలయానికి ప్రారంభోత్సవంచేస్తూ వివరించారు శ్రీ మంత్రిగారు ఇంకాఇలాఅన్నారు - గ్రంథాలయ వుద్యమం ఇంకా ఎక్కువగా అభివృద్ధి చెందాలి ముఖ్యమైనవి వున్నందున ఈ జరిగిన శాసనసభలో ఈ శాసన నిర్మాణం ఆగిపోయినవి జరుగబోవు శాసనసభలో ఈ సంబంధమైన శాసనము చేయబడును పెండర్స్ సిస్టము విషయములో ఆలోచించి సరియైన విధముగా ఏర్పాటు చేయుటకు ఆలోచించగలము ఇతర దేశములు మాదిరిగా సరియైన గ్రంథాలు ప్రజలకు అందించాలి వుత్తమ విద్యగరపి సరియైనవారిని దేశానికందించాలి మంచి విద్యార్థులను ఉపాధ్యాయులను దేశానికందించాలి శ్రీ నెహ్రూ ప్రపంచనాయకులలో ఒకరు నా దృష్టిలో ఆయన అవతారమూర్తి ఈనాడు ప్రపంచమంతా ఆయనను పూజిస్తుంది స్వరాజ్యం వచ్చిన ఈ కొద్ది కాలంలో దేశంలో ఇంతమార్పు ఎలా జరిగిందని అంతా విభ్రాంతిపడుచున్నారు

ఇంగ్లీషును గూర్చి ప్రస్తావిస్తూ శ్రీ మంత్రిగారిలా అన్నారు ఇంగ్లీషు భాష పరాయిభాష అని దాన్ని తీసివేయకూడదు మనం ఈనాడు ఇంత అభివృద్ధికి వచ్చామంటే అదే కారణం అప్పుడే తొందర పడరాదు ప్రపంచములో గొప్పగ్రంథాలుగల భాషఅది మన పిల్లలు అభివృద్ధి చెందాలంటే ఇంక కొంతకాలము ఇంగ్లీషుభాష మన దేశములో వుండాలి మనరాష్ట్రములోనిమూడువిశ్వవిద్యాలయాలలో ఇంగ్లీషు ప్రధాన భాషగా వున్నది దానిని మార్చాలంటే అన్ని భాషలలో మంచి ఉపాధ్యాయులు కావాలి పెద్దలు మాట్లాడే ఈ భాష విషయములో తొందరపాటు కూడదనిరి ప్రాంతీయ భాషలు అభివృద్ధి కావాలి గాని ఇంక కొంతకాలము అందుకు అవసరం తొందర పాటు తగదు

సభకు శ్రీ కొత్తపల్లి ఉమామహేశ్వరరావు [జిల్లా గ్రంథాలయ కమిటి అధ్యక్షులు] అధ్యక్షత వహించిరి శ్రీ పువుమహేశ్వర రావుగారు మాట్లాడుచు టెండర్ సిస్టమును తీసివేసి డైరెక్టుగా పబ్లిషర్స్‌నుండి కొనుటకు లోకల్ లైబ్రరీ అథారిటీ వారికి అధికార మివ్వవలెననిరి గ్రంథాలయోద్యోగులకు సర్వీసు నిబంధనలు వెంటనే అమలు పర్చవలసినదిగా విజ్ఞప్తిచేసిరి శ్రీ మంత్రిగారికి దుగ్గిరాల పంచాయితీ బోర్డు, మండల కాంగ్రెసు సంఘం సన్మాన పత్రములు సమర్పించిరి పిదప శ్రీ ఆలపాటి వెంకట్రామయ్య ఎమ్ ఎల్ ఎ గారు మాట్లాడుచు ప్రాథమిక పాఠశాలలో బోధించుటకు మంచి అనుభవము గలిగిన విద్యాధికులను వేయవలయుననిరి విదేశములో మాదిరిగా చిన్న తరగతులలో మంచి ఉపాధ్యాయులున్న విద్యా పాటవము పెంపొందగలదన్నారు

ఆంధ్రప్రదేశు శ్రీ మంథెన వెంకటరామ ఎమ్-ఎల్. ఎ గారు మాట్లాడుచు కాంగ్రెసు ప్రభుత్వము చేసిన అనేకమయిన పనులు వివరించారు ముఖ్యముగా నిజాం పట్నమునుండి హైదరాబాద్ వరకుట్రాంకురోడ్డువేయుటకు నిర్ణయించబడినదని చెప్పారు

ఎదవ శ్రీ వెలిగళ్ళ సత్యనారాయణ రావు ఎమ్ ఎల్ సి గారు ఈ గ్రంథాలయమును ప్రభుత్వ గ్రంథాలయముగా మార్చుటకు అంగీకరించి ఇచ్చిన ట్రస్టీ శ్రీ నిమ్మగడ్డహనుమంతరావుగార్కి వచ్చిన అతిథులకు పెద్దలకు వందన సమర్పణ చేసిరి పిదప మంత్రిగారి గౌరవార్థం శ్రీ సత్యనారాయణగారు విందుఏర్పాటుచేసిరి పెదకాపూరు లైబ్రేరియన్ శ్రీ శర్మగారు మానవహక్కు అసాహిత్య ప్రచార ప్రదర్శనము ఏర్పాటు చేసిరి

వ్యవసాయాభివృద్ధికై వెనుకబడిన వర్గాలకు సాయం

యు పి ప్రభుత్వంచే రు 240 లక్షుల కేటాయింపు

లక్నో ఫిబ్ర 4

వ్యవసాయాభివృద్ధివనులకై షెడ్యూల్ కులములు పూర్వవేరస్థ తెగలు వెనుకబడిన తరగతులకు ఆర్థిక సహాయాన్ని ఇచ్చుటకు 240 లక్షలు ఉత్తరప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వము అలాట్ చేసినది వర్తమాన సంవత్సరములో 250 లక్షలు ఈతెగలకై కేటాయింపబడి యుండెను 35 వందల కుటుంబాలకు రెండవ ప్రణాళికాకాలములో వ్యవసాయం ద్వారా పునరావాసం కల్పించబడుచున్నది

ఇండియా, వెస్టిండీస్‌ల మధ్య తుది క్రికెట్ పోటీ

రాష్ట్రపతిచే 6 వ తేదీన ప్రారంభోత్సవం

న్యూఢిల్లీ ఫిబ్ర 4

ఫిబ్రవరి 6 వ తేదీన ఇండియా వెస్టిండీస్‌ల మధ్య ప్రారంభమయ్యే తుదిదయిన అయిదవ పోటీకి భారతాధ్యక్షులు డా॥ రాజేంద్ర ప్రసాద్ ఇక్కడ ప్రారంభోత్సవం చేస్తారు

ఫిబ్రవరి 7 వ తేదీన ఉభయజట్లకు జరిగే క్రికెట్ పోటీని ఉప రాష్ట్రపతి డా॥ రాధాకృష్ణన్ సందర్శిస్తారు మరుసటి రోజు క్రికెట్ ఆటను ప్రధాని నెహ్రూ తిలకిస్తారు

ఫిబ్రవరి 10 నుండి గుంతకల్లు వస్త్రాలమిల్లు కార్మికుల సమ్మె

గుంతకల్లు, ఫిబ్రవరి 4

గుంతకల్లు వస్త్రపు మిల్లుల కార్మికులు ఫిబ్రవరి 10వ తేదీనుండి సమ్మె చేయడానికి నిర్ణయించి మిల్లు యజమానులకు నోటీసు ఇచ్చారు తమ డిమాండ్లపై మేనేజిమెంటుతో సంప్రదింపులు విఫలమైన పిమ్మట యీనిర్ణయం కార్మికుల సమావేశంలో తీసుకోబడింది- బేసిక్ వేతనాల పునర్నిర్ణయం కరవుభత్యం పెంపుదల ప్రావిడెంట్ ఫండ్ బోనస్ వైద్యసౌకర్యాలు, యూనియన్ పరిగణన మున్నగునవి కార్మికులు కోరుతున్నారు

మానవల్లి రామకృష్ణకవి వ్యాసరచన పోటీ

హైదరాబాద్, ఫిబ్రవరి 4

ఉస్మానియా విశ్వవిద్యాలయం ఆర్ట్సు-కామర్సు కళాశాల తెలుగు సారస్వత సమితి ఆధ్వర్యాన అఖిల కళాశాలల వ్యాసరచన పోటీనిగురించి తెలుగు సారస్వత సమితి కార్యదర్శి శ్రీ వీరయ్య ఇలా తెలుపుతున్నారు:

'సమితి ఆధ్వర్యమున అఖిల కళాశాల వ్యాసరచన పోటీజరుపబడును వ్రాయవలసిన విషయము నా అభిమాన నవలారచయిత" వ్యాసములు సంపువారు తమ వ్యాసములను 18 2-59వ సాయంత్రం 5 గంటల వరకు అందజేయవలయును బహుమతిపొందినవారికి పోతన భాగవతము బహుమతి యివ్వబడును

ఎన్-జి-ఓల "డి-డే"

తెనాలి, ఫిబ్ర 4

తెనాలి తాలూకా ఎన్-జి-ఓ అసోసియేషన్ డి-డే సందర్భములో సాయంత్రము 5 గంటలకు ఎన్-జి ఓ క్లబ్ నుండి ఊరేగింపుతీసినది పిదప 5 న్నర గంటలకు సదరుక్లబ్ ఆవరణలో పెట్టి నాగేశ్వరరావు అడ్వొకేట్ గారి అధ్యక్షతన బహిరంగసభ జరిగినది సభలో శ్రీ రావి అమ్మయ్య తాలూకా కమ్యూనిస్టుపార్టీ నాయకులు శ్రీ నన్నపనేని వెంకట్రావు మాజీ చైర్మన్ రాష్ట్రప్రజాసోషలిస్టుపార్టీ నాయకులు శ్రీ ఎల్ బి పి ఆర్ విశ్వేశ్వరశర్మ పట్టణజనసంఘ అధ్యక్షులు శ్రీ ఎన్ కృష్ణమూర్తి బి ఏ పోస్టల్ ఇనస్పెక్టర్ తెనాలి శ్రీ కె- తాళాబాధీ అడ్వొకేట్, ఎన్ బి బసవయ్య గారలు మాట్లాడిరి పిదప శ్రీ వై కృష్ణమూర్తి అసోసియేషన్ కార్యదర్శిగారు వందనసమర్పణచేసిరి



ఢిల్లీ రమణీయతకు అనుగుణంగా నిర్మించబడిన అమెరికా రాయబార కార్యాలయపు ముందుభాగం బంగారువన్నె స్తంభాలను నగిషీ గోడలను ఇందు చూడవచ్చు

తెనాలి మునిసిపల్ 9వ సాంస్కృతికోత్సవములు

[స్వ- వి-]

తెనాలి ఫిబ్రవరి 4

జనవరి 29 నుండి 21వ తేదీవరకు పై ఉత్సవాలు జరిగినవి 29వ తేది ఉదయం శ్రీ మీనన్ ఆర్-డి ఓ-గారి బాలబాలికల స్పోర్ట్సు ప్రారంభించబడినవి పిదప శ్రీ పెడిల్ (ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్)గారుఎన్ సి ఎ ఏ-సి ఎ వందన స్వీకారముచేసిరి దా దా పు తెనాలి పట్టణములోని మునిసిపల్ అండ్ ఎయిడెడ్ పాఠశాలల విద్యార్థి విద్యార్థినులు అందరు ఆటలలో పాల్గొనిరి గెలుపొందినవారికి శ్రీమతి హేమలతా పెడిల్ గారు బహుమతి ప్రదానము చేసిరి ఈ సందర్భమున జరిగిన సభకు శ్రీ కె-సి- పాలు సబార్డినేట్ జడ్జిగారు అధ్యక్షత వహించిరి ఎక్కువ మార్కులు సంపాదించిన 8వ వార్డు మునిసిపల్ హయ్యర్ ఎలిమెంటరీ పాఠశాలకు మోటపల్లివారి సీల్డు రామిరెడ్డి సీల్డు బహూకరించబడినవి

ప్రతిరోజు సాయంత్రం వైజ్ఞానిక ప్రదర్శనములు విద్యార్థులు ఉపాధ్యాయులు పాతవిద్యార్థులు, చక్కగా ప్రదర్శించిరి డ్యాన్సులో ప్రత్యేక నిపుణత చూపిన వారికి వేషములలో ప్రత్యేకత చూపినవారికి ప్రత్యేకముగా కొందరు పెద్దలు రజత కప్పులు పతకములు బహూకరించిరి ఈ సందర్భములో ఏర్పాటు చేసిన వస్తు ప్రదర్శనశాలకు శ్రీ రెడ్డి బస్తుల రామిరెడ్డి ప్రపైడింగు తెంచి మేజిస్ట్రేటు ప్రారంభోత్సవము చేసిరి శ్రీ పి- నాగభూషణము నాయుడు బి- ఏ- కమీషనర్ మరియు స్పెషలాఫీసర్ గారు మంచి సదుపాయములు చేసిరి ఆటలలో పాల్గొను విద్యార్థుల వైద్య సౌకర్యనిమిత్తం అయాసమయమునబట్టి డాక్టర్ల సహాయముకూడా ఏర్పాటు చేసిరి బహుమతి ప్రదాన అనంతరము శ్రీ ఎల్ ముత్తీశ్వరరావుగారు [మునిసిపల్ హైస్కూలు హెడ్ మాస్టరు] వచ్చిన పెద్దలకు వందన సమర్పణ చేసిరి

మానవల్లి రామకృష్ణకవి వ్యాసరచన పోటీ

హైదరాబాద్, ఫిబ్రవరి 4

ఉస్మానియా విశ్వవిద్యాలయం ఆర్ట్సు-కామర్సు కళాశాల తెలుగు సారస్వత సమితి ఆధ్వర్యాన అఖిల కళాశాలల వ్యాసరచన పోటీనిగురించి తెలుగు సారస్వత సమితి కార్యదర్శి శ్రీ వీరయ్య ఇలా తెలుపుతున్నారు:

'సమితి ఆధ్వర్యమున అఖిల కళాశాల వ్యాసరచన పోటీజరుపబడును వ్రాయవలసిన విషయము నా అభిమాన నవలారచయిత" వ్యాసములు సంపువారు తమ వ్యాసములను 18 2-59వ సాయంత్రం 5 గంటల వరకు అందజేయవలయును బహుమతిపొందినవారికి పోతన భాగవతము బహుమతి యివ్వబడును

ఎన్-జి-ఓల "డి-డే"

తెనాలి, ఫిబ్ర 4

తెనాలి తాలూకా ఎన్-జి-ఓ అసోసియేషన్ డి-డే సందర్భములో సాయంత్రము 5 గంటలకు ఎన్-జి ఓ క్లబ్ నుండి ఊరేగింపుతీసినది పిదప 5 న్నర గంటలకు సదరుక్లబ్ ఆవరణలో పెట్టి నాగేశ్వరరావు అడ్వొకేట్ గారి అధ్యక్షతన బహిరంగసభ జరిగినది సభలో శ్రీ రావి అమ్మయ్య తాలూకా కమ్యూనిస్టుపార్టీ నాయకులు శ్రీ నన్నపనేని వెంకట్రావు మాజీ చైర్మన్ రాష్ట్రప్రజాసోషలిస్టుపార్టీ నాయకులు శ్రీ ఎల్ బి పి ఆర్ విశ్వేశ్వరశర్మ పట్టణజనసంఘ అధ్యక్షులు శ్రీ ఎన్ కృష్ణమూర్తి బి ఏ పోస్టల్ ఇనస్పెక్టర్ తెనాలి శ్రీ కె- తాళాబాధీ అడ్వొకేట్, ఎన్ బి బసవయ్య గారలు మాట్లాడిరి పిదప శ్రీ వై కృష్ణమూర్తి అసోసియేషన్ కార్యదర్శిగారు వందనసమర్పణచేసిరి

గుజరాత్ రాష్ట్ర సాధన ఉద్యమాన్ని తీవ్రతరం చేయనున్నట్లు పరిషత్తు అధ్యక్షుని ప్రకటన

అహ్మదాబాద్, ఫిబ్ర 4

ప్రజాభిప్రాయానికి ప్రభుత్వంఒడంబడేలా చేయుట లేనిచో ప్రభుత్వ నిర్వహణ అసాధ్యం చేయుట పరిషత్ జనరల్ కౌన్సిల్ గత ఆదివారంచేసిన రాజకీయ తీర్మాన ఉద్దేశమై ఉన్నదని మహాగుజరాత్ జనతాపరిషత్ అధ్యక్షులు ఇందూలాల్ యాజ్ఞిక్ ఎం పి పత్రికా ప్రతినిధులకు తెలిపారు

పరిషత్తు తన ఆశయసాధనకు పోలీసు మరియు ఇతర ప్రభుత్వోద్యోగులను రాజీనామా పెట్టుడని కోరనున్నదని గుజరాత్‌లో సాధారణ సమ్మెకు ఆదేశమున్నదని శ్రీ యాజ్ఞిక్ సూచించారు ఈసంవత్సరాంతంలోగాశాము ఉద్యమాన్ని పూర్తిచేయనున్నట్లుఅందువలన వచ్చే మూడు నెలలో ఉద్యమాన్ని తీవ్రతరం చేయనున్నట్లు వీరు తెలిపారు ఇంకా కాముప్రజలు మంత్రుల రాకలను బహిష్కరించాలనికోరగలమనిసూచించారు- అయితే యివన్నీ శాంతియుతంగా జరుగగలవన్నారు గుజరాత్ ప్రజలు ద్విభాషా బొంబాయి రాష్ట్రాన్ని వ్యతిరేకిస్తున్నారని వివరించారు

దక్షిణ సహకార యూనియన్

[స్వ-వి]

తెనాలి, ఫిబ్ర 4

దక్షిణ సహకార యూనియన్ సర్వసభ్య సమావేశము యూనియన్ అధ్యక్షులు శ్రీ ఆలపాటి వెంకట్రామయ్య (ఎం-ఎల్-ఏ) గారి అధ్యక్షత న యూనియన్ ఆఫీసు భవనములో సమావేశమై సదరు యూనియన్ నుండి గుంటూరు జిల్లా కో ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకు డైరెక్టరుగా శ్రీ పాలడుగు సాంబశివరావు గారిని ఏకగ్రీవముగా ఎన్నుకొనిరి

హెచ్ ఎస్ సి పరీక్ష ప్రారంభ తేదీ

హైదరాబాద్ ఫిబ్రవరి 4

హైదరాబాదు సెకండరీ ఎజుకేషన్ బోర్డు యొక్క ఒక ప్రకటన వెలువరించి హెచ్- ఎస్- సి- మరియు హయ్యర్ సెకండరీ పరీక్ష మార్చి 30వ తేదీనుండి ప్రారంభమవుతవి

లిప్టన్స్ టీ పనివారల వేతనాలు

20 శాతం హెచ్చింపుకు సుప్రీంకోర్టు తీర్పు

న్యూఢిల్లీ ఫిబ్రవరి 4

లిప్టన్స్ లిమిటెడ్ ఢిల్లీ ఆఫీసు పనివారల వేతనాలలో ఇరువదిశాతం అదే నిష్పత్తిలో వారి కరువు భత్యమును హెచ్చించవలెనన్న ఇండస్ట్రియల్ ట్రిబ్యూనల్ అవార్డును సుప్రీంకోర్టు నేడు సమర్థించినది అయితే ఈ హెచ్చింపు 1954 జనవరి మొదటి తేదీ నుండి అమలులోనికి రావాలన్న పారిశ్రామిక వ్యాయస్థానపు నిర్ణయాన్ని త్రోసివేసినది ఇదుకు ప్రత్యామ్నాయంగా 1955 నవంబర్ మొదటి తేదీ నుండి వేతనాల హెచ్చింపు అమలుకు తేవాలని అనింది

వెండి, బంగారు ధరలు

సముద్రాల రామవులుగారి చంద్రయ్య దుకాణం

నిర్దంబర్ బజార్, ఫోన్ నెం-4890

హైదరాబాదు, ఫిబ్రవరి 4

బంగారం	116-12-0
ఆర్నోక్ ఫీపులు	117-4-0
నవరసు	74-8-0
వెండి 100కు	196-4-0
చిల్లర కు 1 కి	2-0-0

10వ సంయుక్త వారము

ముత్తాతల ఆర్జనతోటి మొనగాళ్లుగ పోజులువేసి, సూటు, బూటు నీటుగ తొడిగి, సొత్తంతా హారం చేసే

చదువు సంధ్యలేని చవటను గానోయ్! మొగవారి నాటకాలు వినియుంటినోయ్! వారి మోజు లెంత బూటకాలో తెలుసుకుంటినోయ్!

అన్నపూర్ణా వారి

మాంగల్యబలం

తా॥ సావిత్రి, రాజసులోచన సూర్యకాంతం, కన్నాంబ, నాగేశ్వరరావు రంగారావు రేలంగి, రమణారెడ్డి

ప్యాలెస్ హైదరాబాద్ | అజంతా సికింద్రాబాద్ | రామా వరంగల్

ఆటల సమయాలు 6-15, 9-30 గం॥

(Trupix) నవయుగ రిలీజ్

కిర్లోస్కర్

(1888 నుండి ప్రసిద్ధమైనది)

ఇనుప నాగళ్లు

మంచి పండ్లు పండాలంటే భూమికి సమంతమైన సాగుబడికావాలి మంచి సాగుబడి పరిమైన పనిముట్లపై ఆధారపడి వుంటుంది ఈ దోవనలో రైతులు కిర్లోస్కర్ నాగళ్లనే కోరుకుంటారు ఎందుకంటే అవి గట్టిగా వుండి ఇతర అడ్డంకులు కలుగకేయకుండా ఎల్లకాలం మన్నుకొని మూడు తరాలుగా రైతులు దీనిని ఉపయోగించుచున్న విషయము దీనికి దానితో సరిపోలు నేరు గుణానికి సరిపోవు విధంగా నాగలిని ఎన్నుకోండి



కిర్లోస్కర్ బ్రదర్స్ లి, కిర్లోస్కర్‌వాడి (పూణా జిల్లా)

ఇన్‌ఫెన్‌టోన్ గ్రైప్‌వాటర్ కొని

ఉత్తమ బహుమతులు పొందండి

అఖిలభారత పారిశ్రామిక ప్రదర్శనము హైదరాబాద్ 1959 నందు లభించును

1-1-1959 నుండి 10-2-59 వరకు అఖిలభారత పారిశ్రామిక ప్రదర్శనములో అజంతా గేటువద్దగల మా స్టాల్ నెంబర్లు 635, 636 637 కు దయచేయండి

దిగువ బహుమతులు గలవు

(1) రేడియో (2) గాడ్‌రెజ్ స్టోర్ వెల్ క్యాబినెట్ (3) ఉపా కుట్టుమిషను (4) హింద్ సైకిల్ (5) ఉపా ఫ్యాన్ మరియు ఇతరములైన 10 కన్‌సోలేషన్ బహుమతులు

పూర్తి వివరములు మా స్టాల్స్ వద్ద మరియు పంచిపెట్టబడు కరపత్రములద్వారా పొందవచ్చును

స్టాల్స్ వద్ద ఉచిత చిత్రప్రదర్శనములు చూడవచ్చును

హైద్రాబాద్ కెమికల్ & ఫార్మస్యూటికల్ వర్క్స్ లిమిటెడ్

హైదరాబాద్ - (ద)

నేటిరాత్రి నేటిరాత్రి

అత్యుత్తమ ఆకర్షణీయచిత్రము

తా॥ కృష్ణకుమారి, అమర్‌నాథ్, కాంతారావు, రాజనాల, రమణారెడ్డి మిక్కిలినేని, పద్మనాభం

దర్శకత్వం

చంద్రమోహన్.

సంగీతం

ఘంటసాల.

రాజేశ్వర్ సికింద్రాబాద్.

కమల్ హైదరాబాద్.

నేడు 2 ఆటలు 6-15, 9-30 గం॥

మహేశ్వరీ పిక్చర్స్ విడుదల

Trupix

ది హైదరాబాద్ సెంట్రల్ కోపరేటివ్ యూనియన్ లిమిటెడ్
గన్‌ఫౌండ్రి హైదరాబాద్

కావలెను

కార్యాలయ నిర్వహణ, సెక్రెటేరియట్ పనిలో మంచి అనుభవము పొంది ఉర్దూ తెలుగు, ఇంగ్లీషు తెలిసి యీ భాషలలో వుత్తర ప్రత్యుత్తరములు చేయగలిగినట్టి వ్యక్తి కావలెను అకౌంట్స్ టైపింగ్ పని అదనపు యోగ్యతలుగా పరిగణింపబడును కోపరేటివ్ వ్యవస్థలో నమ్మకముకలిగి దాని పనిలో అనుభవము పొందినవారు మాత్రమే దరఖాస్తు చేయవలెను పై యోగ్యతలు, అనుభవము పొంది గ్రాడ్యుయేట్లనయినవారికి ప్రాధాన్యత యివ్వబడును నెల వేతనము రు 200/ అన్నీకలిపి చెల్లించబడును

దరఖాస్తులు 15-2-1959 లోపు అందజేయవలెను

ప్రెసిడెంట్
ది హైదరాబాద్ సెంట్రల్
కోపరేటివ్ యూనియన్ లిమిటెడ్,
గన్‌ఫౌండ్రి హైదరాబాద్

థియేటరుయొద్ద ఉ॥ 10-0 గం॥ నుండి 1-0 గం॥ వరకు
మరియు సా॥ 5-0 గం॥ నుండి 8 0 గం॥ వరకు
అడ్వాన్సు బుకింగ్

అభిమాన నటుడు పృథ్వీరాజ్ కపూర్
చిత్రాటాకీసులో
సికింద్రాబాదు
తన నాటకాలను ప్రదర్శిస్తున్నారు

పరాన్	పైసా
6-2-59	7-2-59
ఆహుతి	గద్దార్
8-2-59	9-2-59

రోజూ రాత్రి 9 గంటలకు
రుసుములు రు 10 రు 5 రు 3 రు 2, రు 1

నేటిరాత్రి నేటిరాత్రి
జంటనగరములలోని థియేటరులు ప్రేక్షకులచే
క్రిక్కిరిసి పోవుచున్నవి

కడుపుబ్బ నవ్వించు కమ్మని హాస్యరసచిత్రము

విజయా ప్రొడక్షన్సు
అప్పుచేసి
పప్పుకూడు
[తెలుగు]

శ్రీ॥ ఎన్ టి రామారావు, జమున, జగ్గయ్య సావిత్రి,
ఎస్ వి రంగారావు, సి ఎస్ ఆర్, శివరావు, రేలంగి, గిరిజ,
ఇ. వి సరోజ గేవాకలర్ నృత్యములు

సాగర్ & ప్యారడైజ్
హైద్రాబాద్ సికింద్రాబాద్
ఫిబ్రవరి 8 వరకు 8 ఆటలు ఫిబ్రవరి 8 వరకు 8 ఆటలు
2-15 6-0 & 9-30 గం॥ 2-30, 6-15 & 9-45 గం॥

ప్యారడైజ్ టాకీసులో ఉ॥ 10-0 నుండి 1-0 గం॥ వరకు మరియు ఆటల సమయములోను హెచ్చుతరగతులకు అడ్వాన్సుబుకింగ్ గలదు

మరియు మార్కండేయ - వరంగల్
(విజయవిడుదల)

(Trupix)

నేడు 6-30 నుండి గొప్ప విడుదల
భాగ్యవాన్ చిత్రా వారి
"గౌరీశంకర్"
(హిందీ)
శ్రీ॥ దిలీప్‌కపూర్, సులోచన, జీవన్,
కథ మరియు సంభాషణలు పండిట్ ముఖరం శర్మ
ప్లేబాక్ ఆషాఖాన్ ప్లే పమ్‌షాద్,

ప్రభాత్ హైదరాబాద్ అలంకార్ సికింద్రాబాద్ లక్ష్మి వరంగల్
(Bahar)

అవినీతి నేరాలు

అక్టోబరు-డిసెంబరులందు జరిగిన కృషి

న్యూఢిల్లీ ఫిబ్రవరి 4

ప్రత్యేక పోలీసు సంస్థ సూచనపై డిపార్టుమెంటులద్వారా జరిపిన విచారణల ఫలితంగాను ప్రాసిక్యూషన్ల ఫలితంగానూ నిరుడు అక్టోబరు డిసెంబరులో నేరస్థులైన ఆఫీసర్లపైన వ్యక్తులపైన మొత్తం సుమారు 68 000 రూ॥ బాకా జరిమానాలు వేశారు-

21 మంది ప్రభుత్వోద్యోగులతో సహా 52 మంది వ్యక్తులకు శిక్షపడింది- ఇందులో 22 మందికి కఠినశిక్షణ విధించారు-

డిపార్టుమెంటు ఉద్యోగస్థులకు సంబంధించిన 98 కేసులలో 16 మంది గజిటెడ్ ఆఫీసర్లతోసహా 115 మంది ప్రభుత్వోద్యోగులకు శిక్షలు పడ్డాయి- గజిటెడ్ ఆఫీసర్లలో ఒకర్ని బర్తరపు చేయడం ఇద్దర్ని సర్వీసునుండి తొలగించడం ఒకరి సర్వీసును రద్దు చేయడం, ఒకర్ని బలవంతంగా రిటైరు చేయడం మరొకర్ని మూడవ తరగతి ఉద్యోగంలోకి తిప్పి పంపడం, 10 మందిని ఇతర విధాల శిక్షించడం జరిగింది ఇదిగాక అక్రమాచారాలకు పాల్పడ్డ 25 ప్రైవేటు కంపెనీలకు వ్యక్తులకు ఎగుమతి దిగుమతి లైసెన్సులు యివ్వకూడదని అంక్ష విధించడం అయింది-

సర్వీసుకమిషన్‌లో హరిజన సభ్యుని నియామకం

ముఖ్యమంత్రికి అభివందనలు

హైదరాబాద్ ఫిబ్ర 4

ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీసు కమిషన్‌కు ఒక హరిజన సభ్యుని నియమించినందులకు ముఖ్యమంత్రి శ్రీ సంజీవ రెడ్డిని అభినందిస్తూ రాష్ట్రంలోని వెనుకబడిన తరగతుల సమాఖ్య ఉపాధ్యక్షుడు శ్రీ ఎస్- నాగప్ప (ఎం పి-) శ్రీ నంబూరు శ్రీనివాసరావు (ఎం-ఎల్-ఏ) ఒక సంయుక్త ప్రకటన చేశారు

ఈ ఉదాహరణను ఇతర రాష్ట్రాలు కూడా అనుసరించాలని వారు సూచించారు

భిన్నవాదులను గురించి వీరు తమ ప్రకటనలో ప్రస్తావించి హరిజనులంతా మాతృసంస్థ కాంగ్రెసుకే విశ్వాసపాత్రంగా వ్యవహరించాల్సిందిగా కోరారు ముఖ్యమంత్రి సత్కమచర్యలు తీసుకొని మేలుచేకూర్చాలన్న తలంపుతో ఉన్నప్పుడు హరిజనులంతా సమైక్యంగా ఉండి లాభం పొందడం మంచిదని వీరు అన్నారు

యు. పి. లో కాంగ్రెసు ప్రాథమిక సభ్యులు

లక్నో ఫిబ్రవరి 4

ఉత్తరప్రదేశ్‌లో దాదాపు 17లక్షల మంది ఇంతవరకు కాంగ్రెసు ప్రాథమిక సభ్యులుగాచేరారు వీరిలో 8వేల మంది క్రియాశీలి సభ్యులు గత సంవత్సరం 12న్నర లక్షలమంది ఈరాష్ట్రములో ప్రాథమిక సభ్యులుగాచేరారు వీరిలో నాలుగువేల అయిదువందలు క్రియాశీలి సభ్యులు

వెయ్యి రూపాయలు జరిమానా

ఒకటవ తరగతి ఉద్యోగి లంచంపుచ్చుకున్నందుకు

మద్రాసు ఫిబ్రవరి 4

మద్రాసు ఫోర్టు సెయింట్ జార్జిలోని కమేండరు వర్క్సు ఇంజినీరు కార్యాలయంలో పనులనుఅజ్మాయిషీ చేసే ఒక ఒకటవతరగతి సర్వేయర్" ఉద్యోగి లంచం పుచ్చుకున్న నేరానికి శిక్షింపబడ్డాడు ఈయనకు మద్రాసు నగర సెషన్సు జడ్జి 1959 జనవరి 30వ తేదీని వెయ్యి రూపాయలు జరిమానా విధించారు ఒక యం ఇ ఎస్ కంట్రాక్టరు యొక్క బిల్లులను చెల్లించేసందర్భంలో 100 రూపాయలు లంచం పుచ్చుకున్నట్లు ముద్దాయిపై నేరము ఆరోపించబడింది

కేంద్ర దేశీయాంగ మంత్రిత్వశాఖ శాఖాధిపతి ప్రత్యేక పోలీసు సిబ్బంది [మద్రాసు శాఖ] యీ కేసును దర్యాప్తు చేశారు

తెలంగాణా జిల్లాలో "డి-డే"

(1 వ పేజీ తరువాయి)

మహబూబునగర్ లో

డి-డే నాడు మహబూబునగరములో 600 ఉపాధ్యాయులు మరియు బాల్గవతరగతి ఉద్యోగులు పెద్ద ఊరేగింపును చేసి జిల్లా ఉపాధ్యాయ సంఘ అధ్యక్షులైన శ్రీ వి వెంకటరత్నం అధ్యక్షతను సభను జరిపిరి ఇందు బాల్గవతరగతి ఉద్యోగ సంఘాధ్యక్షులు శ్రీ హసన్ మహమ్మద్ పహిల్వాన్ శ్రీ బి జానకిరాం శ్రీ నివాసాచారి శ్రీ పి కాలయ, శ్రీ రామస్వామి క్రొత్త కమిషను నియమింపవలెనని ప్రభుత్వాన్ని కోరుతు ప్రసంగించారు పనపర్తిలో ఊరేగింపు శ్రీ ఎ కనకరాజు అధ్యక్షతను బహిరంగసభ జరిగినవి అడ్వొకేటు శ్రీ వి రామచంద్రారెడ్డి శ్రీ కె ముత్యాంరెడ్డి డా॥ బాలకృష్ణ శ్రీ హరి ఉపన్యసించిన విమ్మట నిధారసులను నిరాకరిస్తూ తీర్మానము చేయబడ్డది నాగర్‌కర్నూలులో ఉపాధ్యాయులు, యన్ జి ఓలు ఊరేగింపులో జాతీయోన్నత పాఠశాలచేరి అచట శాఖాధ్యక్షులు శ్రీ టి వి యన్ ఆచార్యులు అధ్యక్షతలో బహిరంగ సభ చేసిరి శ్రీ మహేంద్రనాథ్ యం ఎల్ ఎ శ్రీ జానంపాటి సత్యనారాయణ శాఖాధ్యక్షులు యన్ జి ఓ అధ్యక్షులు, శ్రీ జలీల్ ఖాదరి నివేదికపట్ల నిరసన తెల్పుతూ ముఖ్యమంత్రికి తీర్మాన పాఠమును పంపిరి కొడంగల్లులో శాఖాధ్యక్షులు ఉపాధ్యాయులందరూ పబ్లిక్ మార్కెటువద్ద ఊరేగింపును ప్రారంభించి ఒక సభను శాఖాధ్యక్షులు శ్రీ కార్యదర్శి అధ్యక్షతను జరిపిరి ఇందు పుర ప్రముఖులు, శ్రీ రంగనాయకులు శ్రీ అబ్దుల్ రహీం దర్శు, శ్రీ నివాసాచారి మాట్లాడిరి తీర్మానము ముఖ్యమంత్రికి పంపబడినది

మెదక్

దీక్షాదిన సందర్భంలో జోగిపేటలో బ్రహ్మాండమైన ఊరేగింపుచేసి ఎనిమిదింటివద్ద యన్ జి ఓ యూనియన్ అధ్యక్షులు శ్రీ రామకృష్ణదాసు అధ్యక్షతను సభనుచేసిరి శ్రీ ఎ యస్ జాఫరా, శ్రీ మహమ్మద్ సుజాయుద్దీన్, జోగిపేట హైస్కూలు ప్రధానోపాధ్యాయులు శ్రీ పర్వరాజ్ హుసేన్‌ఖాన్ శాఖాధ్యక్షులు కాంగ్రెసు కమిటీ అధ్యక్షులు శ్రీ లక్ష్మారెడ్డి శాఖాధ్యక్షులు కాంగ్రెస్ ఉపాధ్యక్షులు శ్రీ రుక్నుద్దీన్ అడ్వొకేటురంగారావు శ్రీ జి డి దేవదానం బాల్గవతరగతి ఉద్యోగుల సంఘాధ్యక్షులు శ్రీ ఇద్దూ బాలి, అడ్వొకేట్లు శ్రీ శ్రీపతిరావు, శ్రీ బెట్టి శివరావు, పేకమిటి నిధారసులు నటి జీవన ప్రమాణము దృష్ట్యా ఎట్లు నిష్ప్రయోజనములో స్పష్టము చేసిరి యం యల్ ఏ, శ్రీ బి స్వామణయ్య డి డే కు రాజకీయాలతో ఎంతమాత్రము సంబంధము లేదనియు శాఖాధ్యక్షులకుగనుండు యం యల్ ఏలు మంత్రులవలె శాఖ యన్ జి ఓలు ఉపాధ్యాయులు ప్రభుత్వ యంత్రాంగములోని శాశ్వత ఉద్యోగ బృందమగుటచే వారికసంతృప్తికలిగించే ప్రభుత్వము ఆదర్శముగ ఉండజాలదని వక్కాణించిరి శ్రీ బి విఠల్ రావు ఆఖరున తీర్మానము ప్రతిపాదించిరి ముఖ్యమంత్రికి తీర్మానమును పంపిరి

సుల్తానాబాదు నందు

సెంట్రల్ పక్షన్ కమిటి ఆదేశాను సారము 200 మంది ఉపాధ్యాయులు బాడ్జీలు ధరించి ఫిబ్రవరి 1 న పట్టణ వీధులలో ఊరేగింపుచేసి, శాఖాధ్యక్షులు శ్రీ యం రాజరెడ్డి అధ్యక్షతను బహిరంగ సమావేశమును జరిపారు టపున్ మ్యునిసిపాలిటి చైర్మన్ శ్రీ అమర్ చంద్ ఓస్వాల్ ప్రసంగించుచూ ఉపాధ్యాయుల ప్రస్తుత దుస్థితిపట్ల సానుభూతిని ప్రకటిస్తూ తత్సంబంధమైన మంత్రులతో పరిష్కారపు సంప్రతింపులు చేస్తామని వాగ్దానంచేసిరి డాక్టర్ కె వి రావు శ్రీ కె రాజేశం శ్రీ సర్వ శ్రీ, శ్రీ డి నరసయ్య శ్రీ కృష్ణమాచారి శ్రీ ఠాకూర్ గిరిధర్ సింగ్, శ్రీ నారాయణరావు శ్రీ లక్ష్మణరావు, శ్రీ యం వి దేశి శాచార్యులు శ్రీ టి వి సత్యనారాయణ జూలపల్లి ప్రధానోపాధ్యాయులు ప్రసంగాల్లో పాల్గొన్నారు తీర్మాన పాఠము ముఖ్యమంత్రికి అందచేయబడింది

మెద్పల్‌లో

మెద్పల్ శాఖాధ్యక్ష ఉపాధ్యాయ సంఘాధ్వర్యమున 1వ తేది ఉదయం ప్రత్యేక బాడ్జీలు, నినాదముల అట్టలు బ్యానర్లతో పట్టణ వీధులలో ఊరేగింపు జరిగి కమ్యూనిటీ హాలులో బేసిక్ ట్రెయినింగ్ స్కూల్ లెక్చరర్ శ్రీ కె రాధాకృష్ణమూర్తి అధ్యక్షతను బహిరంగసభను జరిపారు ఇందు శాఖాధ్యక్షులు శ్రీ యం, నరసింహారావు జిల్లా కౌన్సిలర్ శ్రీ యం ఎ ఫాజిల్, ప్రాథమిక ఉపాధ్యాయ శిక్షణా పాఠశాల అధ్యాపకురాలు శ్రీమతి వెంకటమ్మ, కాంగ్రెసుకార్యకర్త శ్రీ యన్ సుబ్బరాజు జిల్లా

పదయాత్రల ఉద్దేశం

ప్రజలతో సన్నిహితత్వాన్ని అధికం చేసుకొనడమేనని

ప్రధాని నెహ్రూ

న్యూఢిల్లీ ఫిబ్ర 4

పదయాత్రల జరుపడంలోగల ఉద్దేశము గ్రామీణ ప్రజలకు పరిస్థితి తెలియచేయడం కాదని వారితో సన్నిహితత్వాన్ని పెంపొందించుకొనడం కొరకని ప్రధాని నెహ్రూ ఇక్కడ పేర్కొన్నారు

రాజస్థాన్‌లోని భిల్వారా ప్రాంతపు పదయాత్రికుల జట్టుకు సందేశమిస్తూ పదయాత్రలో చేయవలసినది ప్రసంగించడం కాదని వారితో కలసి తిరిగి వారి సమస్యల అవగాహన చేసుకొని వాని పరిష్కారానికి తోడ్పడాలని అన్నారు

సాంకేతిక అభివృద్ధితో ఆధ్యాత్మికవ్యక్తిత్వం

కుంటు పడబోదని ఉపరాష్ట్రపతి వివరణ

బెంగ్లూర్, ఫిబ్రవరి 4

ఆకలి దారిద్ర్యం వ్యాధుల నివారణకు శాస్త్రీయంగా తగు అభివృద్ధిని మన ఆధ్యాత్మిక విలువలకు ఎట్టి భంగం కలుగకుండానే సాధించుకొనవచ్చునని ఉపరాష్ట్రపతి డాక్టర్ ఎస్ రాధాకృష్ణన్ ఇక్కడపేర్కొన్నారు

ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్సెస్ స్వర్ణోత్సవాల రెండవ దినపు సభలో ప్రసంగిస్తూ శ్రీ రాధాకృష్ణన్ భారతదేశం సాంకేతిక అభివృద్ధితో పాటు తన ఆధ్యాత్మిక విలువల పరిరక్షించుకొనగలదని ఈ విషయమయి ఎట్టి సందేహం అవసరం లేదని అభిప్రాయపడినారు సత్యాన్వేషణే సైన్సు అని వ్యాఖ్యానించారు వీరు

శ్రీ సుందరయ్య రాజీనామా వార్త నిజంకాదట

హైద్రాబాద్ ఫిబ్రవరి 4

శాసనసభ ప్రతిపక్ష నాయకత్వానికి శ్రీ పుచ్చలపల్లి సుందరయ్య రాజీనామా యిచ్చారనే వార్త నిజంకాదనీ ఆయన మాస్కోలో ఉన్నందున శాఖాధ్యక్షులకంగా ఆపదవిని నిర్వహిస్తానని శ్రీ రావినారాయణరెడ్డి (ఎం ఎల్ ఏ) నేడొక ప్రకటనలో పేర్కొన్నారు

ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్

మద్రాసు ఫిబ్ర 4

భారత ఉపరాష్ట్రపతి డా॥ సర్వేపల్లి రాధాకృష్ణన్ బెంగుళూరునుండి విమానంలో నేడిక్కడికి వచ్చారు రేపాయన ఢిల్లీకి వెడుతారు

కౌన్సిలర్ శ్రీ రామకృష్ణారెడ్డి ఉపన్యసించారు శాఖాధ్యక్షులు మూలలనుండి మొత్తము 400 మందిఉపాధ్యాయులు కార్యక్రమంలో పాల్గొనిరి

మహబూబాబాదు మధిర ఖమ్మం మెట్టులలో డి-డే కార్యక్రమం వైభవంగా జరుపబడ్డది పేకమిటిసిఫారసులకు ప్రాతికూల్యము తెలుపుచూ తీర్మానములు ముఖ్యమంత్రికి పంపబడినవి విశాఖపట్నంలో 1500 మంది యన్ జి ఓలు ఉపాధ్యాయులతో కూడిన ఊరేగింపు సభ చిత్తూరు కర్నూలు అనంతపురం, శ్రీకాకుళాలలో అదే విధంగా పెద్ద ఉమ్మడిని 'డి-డే కార్యక్రమం జరిగింది

క్రికెట్ ఆటగాండ్రకు బ్రహ్మానందరెడ్డి విందు

హైద్రాబాద్ ఫిబ్రవరి 4

సెంట్రల్ స్పోర్ట్సుబోర్డు అధ్యక్షులైన ఆర్థికమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి నేటి సాయింత్రం తన అధికార గృహంవద్ద యిటీవల వెస్టు ఇండీస్ జట్టుతో ఆడి ప్రజ్ఞను కనబర్చిన హైద్రాబాద్ క్రికెట్ ఆటగాండ్ర గౌరవార్థం తేనీటి విందుచేశారు

ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవ రెడ్డి కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ అల్లూరి సత్యనారాయణ రాజు, మంత్రులు శ్రీయుతులు కళా వెంకటరావు, గంధి వెంకటరెడ్డి నాయుడు మందుముల నర్సింగరావు దామోదరం సంజీవయ్య, మెహిదీ నవాజ్ జంగ్ అనగాని భగవంతరావు విజయరాజు, శాసన మండలి అధ్యక్షుడు పద్మభూషణ శ్రీ మాడపాటి హనుమంతరావు ఉపాధ్యక్షుడు శ్రీ జి సుబ్బరాజు, శాసన సభ స్పీకర్ శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావు, చీఫ్ సెక్రటరీ శ్రీ ఎం పి- పాయ్ ప్రభృతి అధికార అనధికార ప్రముఖులు విద్యార్థి నాయకులు పత్రికా ప్రతినిధులు విందుకు హాజరైనారు

బ్రాహ్మణ బాలికతో హరిజన యువకుని వివాహం

హైద్రాబాద్, ఫిబ్రవరి 4

బ్రాహ్మణబాలిక కుమారిఅమ్ములు 20 హరిజన యువకుడు శ్రీ శివలాల్ 25 ల మధ్య అంతర్వర్ణ వివాహం ఫిబ్రవరి 2వ తేదీన ఉందాబజార్‌లోని ఆర్యసమాజ్ ఆవరణలో జరిగింది

అదేరోజైన మరో అంతర్వర్ణ వివాహం జనవరి 18వ తేదీన బన్సీలాల్ పేట [సికింద్రాబాద్] బస్తీ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో జరిగింది వరుడు మిశ్రీలాల్, వధువు కస్తూరిభాయి

పిల్లల ఆర్టుపోటీకి ముఖ్యమంత్రి ప్రారంభోత్సవం

హైద్రాబాద్, ఫిబ్రవరి 4

ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవ రెడ్డి ఫిబ్రవరి 8వ తేదీన పబ్లిక్ గార్డెన్స్‌లోని వైనీస్ గార్డెన్సులో ఉదయం 8 గంటలకు పిల్లల ఆర్టు పోటీలకు ప్రారంభోత్సవం చేస్తారు 8 నుండి 12 సంవత్సరాల మధ్య వయస్సుగల 1500 మంది పిల్లలు అందు పాల్గొంటారు ఈ ఉత్సవాన్ని ఏర్పాటు చేస్తున్న హైద్రాబాద్ రోటరీ క్లబ్ 250 బహుమతుల్ని యిస్తుంది

ఉపాధ్యాయ సంఘ కార్యవర్గ సమావేశము

హైద్రాబాద్, ఫిబ్ర 4

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వోపాధ్యాయ సంఘ వార్షిక సమావేశ సందర్భంలో రాష్ట్ర కార్య నిర్వాహక వర్గ సమావేశము డబీర్‌పుర యూనియన్ ఆఫీసు కార్యాలయములో ఫిబ్రవరి 8 న మధ్యాహ్నం 1 గంటకు జరుగును స్టేట్ కౌన్సిలు సమావేశము వివేక వర్ధని కళాశాలలో ఫిబ్రవరి 7 న ఉదయం 9 గంటలకు జరుగగలదు

కేంద్ర కార్యాచరణ సమితి సమావేశము వివేక వర్ధని కళాశాలయందు ఫిబ్రవరి 8 న రాత్రి 8 గంటలకు జరుగును

స్థానిక అభివృద్ధివర్క్సు కార్యక్రమం

కొనసాగించాలని తన శాఖ గట్టిగా సిఫారు చేసినట్లు కేంద్రమంత్రి శ్రీ ఎస్. కె. డే వెల్లడి

హైదరాబాదు ఫిబ్ర 4

ప్రస్తుతం ద్వితీయ పంచవర్ష ప్రణాళికాంతానికి మాత్రమే మంజూరయిన స్థానిక అభివృద్ధి పనుల కార్యక్రమాన్ని కొనసాగించాలని కేంద్ర కమ్యూనిటీ అభివృద్ధిశాఖ గట్టిగా సిఫార్సు చేసిందని ఆశాఖ మంత్రి శ్రీ ఎస్-కె- డే నేడు పటంచెరువువద్ద విలేఖరులతో ముచ్చటిస్తూ అన్నారు

ఈ ప్రణాళికాంతానికి యింతకు ముందు ఆశించిన విధంగా దేశమంతా జాతీయ విశాల సేవాబ్లాకుల్ని నెలకొల్పడం సాధ్యం కానందున యీపొడిగింపు అవసరమైనదనిఆయనన్నారు

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంకూడ యీ అభిప్రాయాన్ని సమర్థిస్తున్నట్లు తెలుస్తున్నది-

ఆంధ్రప్రదేశ్ జిల్లాపరిషత్ బిల్లులోమార్పులు

ఆంధ్రప్రదేశ్ జిల్లాపరిషత్ పంచాయితీ సమితి బిల్లు ప్రజాస్వామ్యవికేంద్రీకరణ ఆశయందృష్ట్యా తగుమార్పులకు గురవుతుందనే అభిప్రాయాన్ని శ్రీ డే వెలిబుచ్చారు-

ఖర్చుఎంతయింది?

పటంచెరువు శిబిరానికి ఎక్కువ ఖర్చయిందా లేదా? అనే ప్రశ్న నేడు ముగింపు ఉత్సవంతో తలెత్తినది-

రాష్ట్రప్లానింగ్ మంత్రి శ్రీ వి-బసవరాజు అంత ఎక్కువ' ఖర్చుకాలేదన్నారు-

శిబిరాన్ని ఉన్నతాధికారులు పోలీసులు చుట్టుముట్టి ఉండటంగాక గ్రామప్రజలతో సన్నిహితంగా ఉండే అవకాశం ఉంటే తాను సంతోషించేవాడినని శ్రీ మల్కానీ, ఎం- ఎ- అన్నారు- ఎక్కువఖర్చు పెట్టడంగర్వకారణం కాదన్నారు ఈదశలో శ్రీ వి- బసవరాజు ఎక్కువఖర్చుకాలేదన్నారు-

ఇన్ని గుడారాలు కార్లుకనబడుతున్నాయి- మరి తక్కువఖర్చయిందంటున్నారు- ఇందులో రహస్యం ఏమిటి' అని మల్కానీ అన్నారు-

ఏర్పాట్లలో ఎక్కువ ఏమీలేవనీ శాసనసభ్యులకు కొన్ని సౌకర్యాలు అవసరమనీ అవి సమకూర్చబడినవనీ శ్రీమతి టి లక్ష్మీకాంతమ్మ అన్నది-

పదయాత్ర ముగించుకొని ఢిల్లీకి ఇందిరా గాంధీ తిరిగిరాక

రైల్వేస్టేషన్‌లో ఘన స్వాగతం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 4

ప్రధాని నెహ్రూ నియోజక వర్గ గ్రామాలలో పదయాత్రను ముగించుకొని కాంగ్రెసు అధ్యక్ష పదవిని స్వీకరించే నిమిత్తం శ్రీమతి ఇందిరా గాంధీ నేడు రాజధాని నగరానికి తిరిగి రాగానే పాత ఢిల్లీ రైల్వే స్టేషన్‌లో ఆమెకు ఘనమైన స్వాగతమివ్వబడింది

కాంగ్రెసు ప్రధాన కార్యదర్శులు శ్రీ శాఖర్‌మల్ లైన్ పాండ్ అలీ, ఎం పిలు కార్పొరేషన్ సభ్యులు, ఎలసిసి ఉద్యోగులుకూడ స్టేషన్‌కు వచ్చారు

మద్రాసు ఎన్-జి-ఓలకు రు. 5 తాత్కాలిక సాయం

శ్రీ రామునిమీనన్ అధ్యక్షతన పే కమిషన్ ఏర్పాటు

మద్రాసు, ఫిబ్రవరి 4

మద్రాసుప్రభుత్వం నాన్ గెజిటెడ్ ఉద్యోగులందరికీ 7-12-58నుండి నెలకు 5 రూపాయలు తాత్కాలిక సహాయాన్ని అందజేయడానికి నిర్ణయించినట్లు నేడు ఉభయ శాసన సభల సంయుక్త సమావేశాన్ని ప్రారంభిస్తూ మద్రాసు గవర్నర్ శ్రీ విష్ణు రాం మెధీ ప్రకటించారు

ప్రస్తుతపే స్కేళ్ళను, కరువు భత్యాలను గురించి విచారణచేసి మున్ముందు అమలు పరచడానికి అనువుగా రేపన్ పే స్కేళ్ళను సిఫార్సు చేయడానికి ముగ్గురు సభ్యులుగల కమిషన్ ఏర్పాటు చేయబడినట్లు కూడా గవర్నర్ శ్రీ విష్ణురాం మెధీ తెలిపారు

ప్రభుత్వ రిటైర్డ్ చీఫ్ సెక్రటరీ శ్రీ కె రాముని మీనన్ యీ కమిషన్ అధ్యక్షుడుగా ఉంటారు

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ స్త్రీ జనాభ్యుదయశాఖలో ఉద్యోగాలు

ప్రకటన సవరణ

23-1-59 తేదీ గల గోలకొండ పత్రికలో వెలువడిన పై ప్రకటనలో దరఖాస్తులు ఈ కార్యాలయానికి చేరవలసిన తుది తేదీ 1959 ఫిబ్రవరి 2 అని కాక 1959 ఫిబ్రవరి 15 అని చదువుకోవలెను

10-3-310
మాసాబ్‌టాంక్ రోడ్
హైదరాబాదు-4
స్త్రీ జనాభ్యుదయశాఖ డైరెక్టర్
ఆంధ్రప్రదేశ్

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

చిట్ టెండరు నోటీసు

దిగువ కట్టడపు పనులు చేయుటకై రిజిస్టరైన కంట్రాక్టర్లు ప్రతిపత్రాలు సమర్పించిన సంస్థలవద్దనుండి సీలువేయబడిన టెండర్లు కోరబడుచున్నవి టెండర్లు ప్రతిదానికి నియమితమైన తేదీలలో సాయంత్రము 3-0 గంటల వరకు హైదరాబాదు ప్రధాన కార్యస్థానంగాగల మెదకుసర్కిల్ పి డబ్ల్యు డి సూపరింటెండింగ్ ఇంజనీరుగారిచే స్వీకరింపబడును

ఆదేరోజు సాయంత్రము 3-30 గంటలకు టెండర్లు తెరువబడును టెండరుదార్ల అధికారప్రతినిధులు హాజరుగుటకు అనుమతింపబడుదురు

వ నెం	పనుల పేర్లు	కంట్రాక్ట్ పద్ధతి	బయానా ధనం మొత్తం	అగ్రిమెంటు బాండు వ్రాయు సమయములో చెల్లించవలసిన సెక్యూరిటి ధరావత్తు	పని పూర్తి చేయవలసిన కాలపరిమితి	టెండరు పత్రముల ధరఅమ్మకపు పన్నుతో సహా	టెండరు స్వీకరించు తేది	టెండర్ల అమ్మకపు తేది
1	మెదకు జిల్లాలో హైదరాబాదు నాందేడు అశోలారోడు మీద 86/0 మైలునుండి 87/0 మరియు 87/2 మైలునుండి 89/0 వరకు బ్లాక్ టాపింగ్ మీద సీలు కోటింగ్ పనులు	పూర్తి కంట్రాక్ట్	రూ॥ 2 867 00	రూ॥ 2 867 00	12 నెలలు	రూ॥ 11 22	5-3-1959	28 2-1959 నుండి 3 3-59 వరకు
2	మెదకు జిల్లాలో హైదరాబాదు బాంచా రోడుమీద 26/5 మైలు నుండి 78/0 వరకు బ్లాక్‌టాపింగ్ మీద సీలు కోటింగ్ పనులు	పూర్తి కంట్రాక్ట్	రూ॥ 2 755 00	రూ॥ 2 755 00	12 నెలలు	రూ॥ 11 22	5-3-1959	28-2-1959 నుండి 3-3-59 వరకు
3	మెదకు జిల్లాలో హైదరాబాదు నర్సాపూరు మెదకు రోడు మీద 12/0 మైలునుండి 51/3- 75 ఫీట్ల వరకు బ్లాక్ టాపింగ్ మీద సీలు కోటింగ్ పనులు	పూర్తి కంట్రాక్ట్	రూ॥ 2 165 00	రూ॥ 2,165 00	12 నెలలు	రూ॥ 10 20	5 3-1959	28-2-1959 నుండి 3-3-59 వరకు
4	నిజామాబాదుజిల్లాలో హైద్రాబాదు నాందేడ్ అశోలా రోడుమీద 89/0 మైలు నుండి 117/0 వరకు బ్లాక్ టాపింగ్ మీద సీలు కోటింగ్ పనులు	పూర్తి కంట్రాక్ట్	రూ॥ 1 870 00	రూ॥ 1 870,00	12 నెలలు	రూ॥ 10 20	5 3-1959	28 2-1959 నుండి 3-3-59 వరకు

ప్లానులు స్పెసిఫికేషన్‌లతోసహా టెండరుపత్రములు దిగువ సంతకము చేసిన అధికారి కార్యాలయమునుండి అమ్మకముపన్నుతో సహా రొఖ్ఖంగా చెల్లించి పైవ్రాయబడిన తేదీలలో ఆఫీసు పనిచేయు ఏరోజునైనా ఉదయం 11-0 గంటలనుండి సాయంత్రము 5 0 గంటలవరకు పొందవచ్చును

మహమ్మద్ ఉస్మాన్
సూపరింటెండింగ్ ఇంజనీరు, పి డబ్ల్యు డి మెదక్‌సర్కిల్, హెడ్ క్వార్టర్స్ హైదరాబాదు

Edited and Publishedby N Narotham Reddy M A for the Golkonad Publication Ltd atthe Golkonda Press Hyderabad A. P